RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam







# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 | సంచిక : 21 | ఆదిలాబాద్ | శుక్రవారం, మే 23, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## నేడు సంగారెడ్డి జిల్లాకు సీఎం రేవంత్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో బసవేశ్వర విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి, కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభిస్తారు.

రూ. 494.67 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేస్తారు. అనంతరం పస్తాపూర్ లో ఏర్పాటు చేసిన బహిరంగసభకు సీఎం హాజరై ప్రసంగిస్తారు.

# 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం

- జూన్ 02న సాంక్షన్ లెటర్స్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి సహకరించండి
- అన్ని బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించండి.
- మానవ వనరుల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ వైపు దేశం మొత్తం చూస్తున్నది
- వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం
  ఆయిల్ ఫామ్ పంట రుణాల విషయంలో ఉదారంగా వ్యవహరించండి
- 12600 కోట్ల రూపాయలతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాం
- సామాజిక బాధ్యతను నెరవేర్చే క్రమంలో బ్యాంకర్లు ముందంజలో ఉండాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బీసీ) సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




హైదరాబాద్ : ఉద్యోగ అవకాశాలు రానటువంటి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాష్ట్రంలోఐదు లక్షల మందికి రాజీవ్ యువ వికాస పథకం సాంక్షన్ లెటర్స్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 02న అందించాలని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి బ్యాంకర్లు సహకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. గురువారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యాబుద్ధులు నేర్చిన మానవ వనరులు ఖాళీగా ఉండటం వల్ల లాభం కంటే, సమాజానికి నష్టమే ఎక్కువగా ఉంటుందని, ఆ నష్టం జరగకుండా ఉండాలని వారి మేధస్సును ఉత్పత్తి రంగంలో వినియోగించి జిడిపి కి పెద్ద ఎత్తున ఉపయోగం ఉండే విధంగా రాజీవ్ యువ వికాస పథకం తీసుకువచ్చామని వివరించారు. ఐదు లక్షల మంది యువతకు 9 వేల కోట్ల రూపాయలు సాయం చేసే పథకం దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా తీసుకురాలేదని అన్నారు. పెద్ద ఎత్తున తీసుకొస్తున్న ఈ పథకాన్ని మంచి మనసుతో బ్యాంకర్లు ముందుకు తీసుకువెళ్లాలనిహా కోరారు. రాజీవ్ యువ వికాస పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేణా ఇస్తున్నదని తెలిపారు.హా గతంలో యువతకు స్వయం ఉపాధి కింద రుణాలు ఇచ్చే సమయంలో 70 శాతం రుణం, 30 శాతం సబ్సిడీ ఉండేదని ఇప్పుడు ఇది రివర్స్ గా ఉందన్న విషయాన్ని బ్యాంకర్లు గ్రహించాలన్నారు. 8 లక్షల కోట్ల రూపాయల పైబడి లక్ష్యంగా పెట్టుకున్న వార్షిక రుణ ప్రణాళికలో రాజీవ్ యువ వికాస పథకం కోసం బ్యాంకర్లు 0.2 శాతం మాత్రమే వెచ్చించాల్సి ఉంటుందన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి ప్రజా ప్రభుత్వం బాగా చదివిస్తున్నారు. తద్వారా విద్యలో నైపుణ్యం కలిగిన యువత ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని చెప్పారు.హా ఉద్యోగ అవకాశాలు రాని వారి మేధస్సును కూడా ఈ సమాజానికి వాడాలని వారి మేధస్సును వ్యాపారంలో కానీ ఉత్పత్తి రంగంలో వాడితే ఆ సమాజానికి మంచి మేలు జరుగుతుందనిహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ మంత్రిమండలి ఆలోచన చేసి యువత కోసం ఈ పథకం తీసుకొచ్చామని వివరించారు. జూన్ 02న 5 లక్షల మంది యువతకు సాంక్షన్ లెటర్స్ పంపిణీ చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రత్యేక నోడల్ అధికారిని ఎస్ఎల్బీసీ కన్వీనర్ నియామకం చేయాలని కోరారు.హా ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అన్ని బ్యాంకుల తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర స్థాయి నోడల్ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.

### మానవ వనరులపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ రాష్ట్రంలో మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముందుకు వెళుతున్నదని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్య పైన పెద్ద ఎత్తున దృష్టి సారించి స్కూల్ నుంచి యూనివర్సిటీ వరకు ప్రొఫెషనల్ కాలేజీల్లో చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వైపు దేశం మొత్తం చూస్తున్నదన్నారు. అభివృద్ధికి కావలసిన ఇంఫ్రాస్ట్రక్చర్ను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు.

### వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత

ప్రజా ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఇందులోనూ ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రానికి కూడా డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటలకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులో ఉదారంగా వ్యవహరించాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయలను బ్యాంకుల్లో జమ చేశామని గుర్తు చేశారు. పెట్టుబడి సహాయంగా రైతులకు రైతు భరోసా అందిస్తున్నామని రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తున్నదని తెలిపారు.

### 12600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం

అడవిలో అనాదిగా ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి లక్ష్యంగా పెట్టుకొని ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొంది ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 12,600 కోట్ల రూపాయలను కేటాయించామని వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఈ ఏడాది వడ్డీ లేకుండా 20 వేల కోట్లకు పైగా రుణాలు ఇచ్చామని, రానున్న నాలుగు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడమే కాకుండా రకరకాల వ్యాపారాలు చేసుకోవడానికి కావలసిన మార్గాలను కూడా ప్రభుత్వమే వారికి చూపిస్తున్నదని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్టీసీ లో అద్దె బస్సులు పెట్టుకోవడానికి సహకారం అందిస్తున్నామని, అదేవిధంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు.హా రాష్ట్రంలో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చి 2030 సంవత్సరం నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో మూసి పునర్జీవం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన అనేక రకాలైన క్లస్టర్ తో పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.హా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక బాధ్యతను నెరవేర్చే క్రమంలో బ్యాంకర్లు ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వాలు బ్యాంకింగ్ రంగం రెండు కలిసి సామాజిక బాధ్యతను నెరవేర్చడానికి ముందుకు వెళితే సమాజంలో అశాంతి లేకుండా ఉంటుందన్నారు. సమాజం శాంతియుతంగా ఉంటేనే అభివృద్ధి ముందుకు వెళ్తుందని అన్నారు. ఈహా సమావేశంలోహా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్,హా ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీధర్, ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, నాబార్డ్ సీజీఎం ఉదయ్ భాస్కర్, ఎస్బిఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ కుమార్, ఎస్ ఎల్ బి సి కన్వీనర్ ప్రకాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వరల్డ్ క్లాస్ విధానాలతో తెలంగాణ జూ పార్కులు నడపాలి

రాష్ట్రంలోని జూపార్కుల్లో జంతువుల పరిరక్షణకి ప్రత్యేక చర్యలు అవసరం
ఁజూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ(జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ః ప్రపంచ స్థాయి విధానాలను అవలంభించి రాష్ట్రంలోని జూ పార్కులను నడపాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలోని జూ పార్కుల్లో జంతువుల పరిరక్షణకి ప్రత్యేక చర్యలు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైన సౌకర్యాలతో తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ చెప్పారు. జూలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే... సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాలులో మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) 14వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ లు ప్రియాంక వర్గీస్, రామలింగం, డైరెక్టర్ జూ పార్క్స్ సునీల్ ఎస్. హేరామత్, పలువురు డిఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సందర్శకుల అభిరుచుల మేరకు, పర్యావరణానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా, అటవీశాఖకు ఆదాయం సమకూరే విధంగా పకడ్బందీ ప్రణాళికలతో జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పనిచేయాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా జూ పార్కుల్లో అవలంబిస్తున్న విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని నెహ్రూ జూ పార్క్, కాకతీయ జూ పార్క్, పిల్లలమర్రి మినీ జూపార్క్, లోయర్ మానేరు డీర్ పార్క్, కిన్నెరసాని డీర్ పార్క్ జంతు సంరక్షణ చర్యలు, కేబీఆర్, మృగవని, మహావీర్ హరిణ వనస్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సందర్శకుల సంఖ్య పెరిగినట్టు అధికారులు మంత్రికి వివరించారు. అయితే, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చెప్పారు. అదనపు సౌకర్యాలపై దృష్టి సారించాలని, అందుకు సంబంధించిన అంశాలపై మంత్రి, శాఖ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. కాగా, గత ఏడాది జూ పార్కుల తాలుకూ నిర్వహణ బడ్జెట్ అనుమతులను మంత్రి నుంచి అధికారులు తీసుకున్నారు.

## ధాన్యానికి, పత్తికి, ఇతర పంటలకు నష్టం కలగకుండా చూడండి

- నాలాలు, మ్యాన్ హెూళ్లను మూసి ఉంచండి
- వర్షాలపై కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

హైదరాబాద్, మే 22:: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గురువారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షపాతం కారణంగా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రీమాన్సూన్ యాక్షన్ ప్లాన్లో భాగంగా ధాన్యం, పత్తి కొనుగోలు, పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాల పై సమీక్షించారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారాణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్మెంట్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ కలెక్టర్లకు వివరించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తదుపరి పదిహేను రోజులు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు విషయంలో, కలెక్టర్లకు ఎస్.ఓ.పి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) ఖచ్చితంగా అనుసరించాలని, అనూహ్య వర్షాల వల్ల ధాన్యానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సరిపడిన పరిమాణంలో డిఏపీ, కాంప్లెక్సులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సి.ఎస్ తెలియజేశారు. నకిలీ పత్తి విత్తనాల ముప్పును అరికట్టేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి, టాస్క్ ఫోర్స్ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సి.ఎస్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, సరఫరా కు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఇన్చార్జ్ మంత్రులతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ



యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వివరాలను ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్లకు సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో తెరచి ఉన్న నాలాలు, మాన్హోల్స్ మూసి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు ఫైర్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ఏర్పాడితే కాపాడెందుకు ప్రత్యేక బృందాలను మోహరించారమని తెలిపారు. సివిల్ సప్లైస్ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ, HMWSSB ఎండీ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## భూ విస్తీర్ణం, లావాదేవీలు బట్టి సర్వేయర్ల నియామకం

- ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది
- నక్షా లేని గ్రామాల్లో గ్రామసభలు పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలివిడతలో ఐదువేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని తెలిపారు.నక్షా లేని గ్రామాలు, లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణపై గురువారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్షించారు.

వీరికి ఈనెల 26వ తేదీ నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని మంత్రి గారు తెలిపారు. రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. దరఖాస్తుదారులు సోమవారం రోజు ఆయా జిల్లా సర్వే అధికారులను సంప్రదించాలని సూచించారు. శిక్షణ పూర్తైన వెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం , భూ లావాదేవీలను బట్టి ఆరు నుంచి ఎనిమిది మంది సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు.

రాబోయే రోజుల్లో ప్రతిగ్రామంలో మండలంలో రెవెన్యూ డివిజన్లో పట్టణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలను ఈ సర్వేయర్ల ద్వారా శాశ్వత భూ పరిష్కారం చూపుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యుమెంట్లతోపాటు సర్వే పత్రాన్ని కూడా జత పరచాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

### నెలరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి

రాష్ట్రంలో నిజాం కాలం నుంచి సర్వే జరగని ,ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపడుతున్నామని ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఏ సంస్కరణలు చేపట్టినా ప్రజాకోణంలో ఆలోచించి తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.

## మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై చర్యలు**
**ప్రతి ప్రధాన కార్యాలయాలలో ఫేస్ రికగనైజేషన్ తో బయో మెట్రిక్ ఏర్పాటు చేయాలి**
**- అధికారులు రైతులకు అందుబాటులో లేకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరిక**

హైదరాబాద్,మే22(వుదయం పతినిధి): వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్లోని బిఆర్కె భవన్లోని మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా, కార్యాలయానికి ఆలస్యంగా హాజరైన అధికారులపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, మార్కెటింగ్ డైరెక్టర్ గారికి ఆలస్యంగా వచ్చిన సిబ్బంది మీద వెంటనే మెమో ఇచ్చి, సంజాయిషీ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు మార్కెటింగ్ డైరెక్టర్ గారు మొత్తం 53 మంది రెగ్యులర్ సిబ్బందిలో 16 మంది ఆలస్యంగా హాజరయ్యారని, 42 ఔట్ సోర్సింగ్ సిబ్బందిలో 5గురు మాత్రమే ఆలస్యంగా హాజరయ్యారని, వారికి మెమో జారీ చేశామని తెలిపారు. దీనికి మంత్రి మార్కెటింగ్ డైరెక్టర్ గారికి వెంటనే ఫేస్ రికగనైజేషన్ తో బయో మెట్రిక్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇకపై ఆలస్యాన్ని వచ్చిన అధికారులు మరియు అందుబాటులో లేని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను ఆదేశించారు. ప్రతిరోజు సిబ్బంది యొక్క హాజరు పట్టికను మంత్రిగారి ఆఫీసుకు పంపాల్సిందిగా ఆదేశించారు.

## సంపాదకీయం

# ప్రైవేట్ చదువులు భారమేనా!

ప్రైవేటు బడి ఫీజు భారమైంది. అక్షరాలు దిద్దించడానికే లక్షలు దాటింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5% దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95% మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వత్రా ఇదే పరిస్థితి. ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే సైతం నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టారీతిగా ఏటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులకు తడిసి మోపెడవుతున్నది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 44 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలో గత మూడేళ్లలో ఫీజులు 50 నుంచి 80 శాతం పెరిగాయని చెప్పినట్లు సర్వే నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న 309 జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93 శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను అవకాశంగా మలుచుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వివిధ పేర్లతో బురిడీ కొట్టిస్తున్నాయి. దీంతో అత్యాశకుపోయి లక్షలు కుమ్మరిస్తూ భారం భరిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఒకప్పుడు గ్రామర్, కాన్సెప్ట్ స్కూళ్లు అంటేనే అదేదో బ్రహ్మ పదార్థంలా చూసేవారు. ఇప్పుడు కాన్సెప్ట్ పోయి టాలెంట్, టెక్నో, ఇ- టెక్నో, డిజి, మోడల్ స్కూల్, ఐఐటి, జెఇఇ, సివిల్స్ ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను ఊహా లోకంలోకి తీసుకెళ్లేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30% ఫీజులను యాజమాన్యాలు యథేచ్ఛగా పెంచుతూ వెళ్తున్నాయి. జీవో నెంబర్ 91 ప్రకారం దరఖాస్తు రుసుం రూ. 100, అడ్మిషన్ ఫీజు రూ. 500 మాత్రమే తీసుకోవాలి. పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టరాదు. సెక్షన్ -8(1) ప్రకారం విద్యా సంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటి, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఇ -టెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జిఒ 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి. అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క కార్పొరేట్ విద్యా సంస్థల్లో అగ్నిమాపక సామగ్రిని పెట్టడం లేదు. కనీసం నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా చెప్పకుండా, పరిమితి లేకుండా ఫీజులను వాళ్లే నిర్ణయించేస్తున్నారు. చాలా పాఠశాలల్లో ఎత్తయిన గోడలు, ఎసి తరగతి గదులు, ప్రత్యేకమైన టేబుళ్లు, కుర్చీలు, ఎసి బస్సులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ మెటీరియల్ చూపి, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. సాధారణంగా, టైర్ 1, టైర్ 2 నగరాల్లో ప్రైవేట్ స్కూళ్ల ట్యూషన్ ఫీజులు ప్రతి నెలా రూ. 2,500 నుండి రూ. 8,000 వరకు ఉంటాయి. కొన్ని స్కూళ్లు వార్షిక ఫీజులు కూడా విధిస్తాయి. ఇవి ఒక్కో స్కూల్‌కి ఒక్కో విధంగా ఉంటాయి. ఉదాహరణకు ముస్సోరీలోని వుడ్‌స్టాక్ స్కూల్ భారతదేశంలో అత్యంత ఖరీదైన పాఠశాలలలో ఒకటి. వార్షిక ఫీజులు రూ. 18 లక్షలకు చేరుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూల్ ఫీజులు తల్లిదండ్రులకు ఒక ప్రధాన అంశం. ఫీజులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్చడానికి వెనకడుగు వేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు, నగరాలు ఫీజులను నియంత్రించడానికి చట్టాలు, నిబంధనలు తీసుకువచ్చాయి. కానీ మన రాష్ట్రంలో విద్యా కమిషన్ వున్నా స్కూల్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు. విద్యార్థుల నుండి తీసుకున్నటువంటి ఫీజులో పాఠశాల నిర్వహణ, విద్యుత్, అద్దె ఖర్చులు, 15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి. 15 శాతం ఫీజును స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్య నిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది. 2008 జిఒ నెం. 90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. దీనికి కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలి. ఈ కమిటీ పాఠశాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితి చూసి ఎంత ఫీజులు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వపరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జిఒ నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజురోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు. ఫీజుల నియంత్రణ, టీచర్ల నియామకం, డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినా వాటిని పాటించడం చాలా ప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడం లేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యా నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000 నుండి రూ. 50,000 వరకు జరిమానా విధించేలా చట్టంలో నిబంధనలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యా హక్కు చట్టంలో ఉంది. కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. చట్టాన్ని ఉల్లంఘించే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా విద్యా వ్యవస్థను నడిపే దిశగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్- 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్- 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25% సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవేకాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడం లేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టినటువంటి బాధ్యత ఉంది. ఈ విధంగా చేసినట్లయితేనే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు.

# దేశద్రోహుల భరతం పట్టాలి

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్ఛారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది. ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హెూటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్‌పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది.

ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

# తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు తాబేళ్లు

ప్రతి సంవత్సరం మే 23న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ తాబేలు దినోత్సవం నిర్వహించ బడుతుంది. తాబేళ్ళ మనుగడపై మానవ దృష్టి సారించడానికి, వాటిని సంరక్షించేలా ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1990 లో స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ అయిన అమెరికన్ తాబేలు రెస్క్యూ ప్రపంచ తాబేలు దినోత్సవ వేడుకలకు స్పాన్సర్ చేస్తుంది. "తాబేళ్లను కాపాడుదాం...ప్రపంచ తాబేలు దినోత్సవ అవగాహనను ప్రపంచమంతా పంచుకుందాం'' నినాదంతో కార్యక్రమాలను చేపడుతుంది. ప్రపంచంలోని పురాతన జీవుల పట్ల జ్ఞానాన్ని పెంచడానికి, ఉన్న జాతులను. కాపాడడానికి ప్రపంచ తాబేలు దినోత్సవం ప్రారంభించ బడింది. తాబేళ్లు పెంపుడు జంతువులుగా కాకుండా వన్యప్రాణులు అనే భావనను వ్యాప్తి చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా తాబేళ్ల పట్ల కారుణ్యం, తాబేళ్ళలో అక్రమ వ్యాపారాన్ని నిలువరించడం...అంతిమ లక్ష్యంగా తాబేలు దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మొట్టమొదటి తాబేళ్లు 300 మిలియన్ సంవత్సరాల క్రితం బల్లులు, పాముల కన్నా మొసళ్ళు, పక్షులకు దగ్గరి సంబంధం ఉన్న సరీసృపాల సమూహం నుండి విడిపోయి పరిణామం చెందినట్లు చెపుతారు. అప్పటి నుండి అనేక తాబేలు జాతులు మనుగడ సాగించాయి. అయితే ఆహార పరిశ్రమ, నివాస విధ్వంసం, గ్లోబల్ వార్మింగ్ మరియు క్రూరమైన పెంపుడు జంతువుల వ్యాపారం ఫలితంగా వేగంగా కనుమరుగు అవుతున్నాయి. తాబేలు లేదా కూర్మము మహా విష్ణువు యొక్క అవతారంగా పురాణాలు పేర్కొన్నాయి. ఇవి దృఢమైన పైకప్పుగల ప్రాచీన సరీసృపాలు. ఇవి ట్రయాసిక్ యుగం నుంచి ఎలాంటి మార్పులు లేకుండా జీవించి ఉన్న జీవులు. వీటిని అతి ఎక్కువ జీవిత కాలాన్ని కలిగియున్న జీవులుగా భావిస్తారు. తాబేలు గుడ్లలో విటమిన్లు, ఖనిజాలు, పచ్చసొనలో చర్మం అందానికి కారణమైన విటమిన్ ఇ మరియు దృష్టికి అవసరమైన విటమిన్ ఎ ఉన్నాయి. ఈ ఆహారంలో విటమిన్ డి పెద్దలలో బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుడ్లలో బి విటమిన్లు ఉన్నాయి, ఇవి మొత్తం శరీర కార్యకలాపాలపై, ప్రధానంగా నాడీ వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ ఉత్పత్తి హృదయనాళ వ్యవస్థ కార్యకలాపాలను సాధారణీకరించే, జుట్టు, గోర్లు, దంతాలను మెరుగు పరిచే ఇతర ప్రయోజన కరమైన పదార్థాలను కలిగి ఉంటుంది. ఖనిజాల విషయాని కొస్తే, తాబేలు గుడ్లలో ఇనుము ఉంటుంది, ఇది రక్తం ఏర్పడటాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారంలో మెగ్నీషియం కూడా ఉంది, ఇది గుండె కండరాల చర్యను మెరుగు పరుస్తుంది. కాల్షియం ఉండటం వల్ల ఎముక కణజాలం బలపడుతుంది. సాధారణ వాడకంతో, జీవక్రియ ప్రక్రియలు, జ్ఞాపకశక్తి, పనితీరు, మొత్తం జీవి యొక్క స్వరం మెరుగు పడతాయి. తాబేళ్ల గుడ్లలో లభించే ప్రోటీన్, కణాల పునరుద్ధరణను మెరుగు పరుస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రేడియేషన్ థెరపీ తర్వాత లేదా పెద్ద మొత్తంలో రేడియేషన్ తీసుకున్నపుడు తాబేలు ఆహారం అవసరమని చెపుతారు. రక్త ప్రసరణ, అలసట, మానసిక రుగ్మతల సమస్యల విషయంలో ఇవి వాడటం మంచిదంటారు. న్యూక్లియర్ పవర్ ప్లాంట్లలో ప్రమాదాల లిక్విడేషన్ ఫలితంగా, లేదా క్రమం తప్పకుండా సంబంధం ఉన్న రేడియేషన్ మోతాదును స్వీకరించే ఫలితంగా, రేడియేషన్ ఎక్స్‌పోజర్ పొందిన వ్యక్తులలో...రేడియేషన్ అనారోగ్యం పరిణామాలతో పోరాడటానికి గుడ్ల యొక్క నిర్దిష్ట కూర్పు సహాయ పడుతుంది. గుడ్డు పదార్థాల ప్రధాన చర్య రోగనిరోధక శక్తిని పెంచడం, ఎముక మజ్జ యొక్క పనిని ఉత్తేజ పరచడం, ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు కారణ మవుతుంది. పక్షి గుడ్ల కన్నా తాబేళ్ల గుడ్లలో పచ్చసొన ఎక్కువగా ఉంటుంది. ఒక తాబేలు గుడ్డులో 10 గ్రా ప్రోటీన్, 12 గ్రా కొవ్వు, 0.8 గ్రా కార్బోహైడ్రేట్లు, 70 గ్రా నీరు, 1.5 గ్రా బూడిద ఉంటుంది. పచ్చసొనలో విటమిన్లు ఇ, గ్రూపులు బి, ఎ, డి ఉంటాయి. మలేషియా వంటకాల్లో, తాబేలు గుడ్లు సాంప్రదాయ జాతీయ వంటకం. అట్లాంటిక్ మహా సముద్రం ద్వీపాలలో, స్థానికులు వెదురు ఆకులతో చుట్టబడిన గుడ్లను తిని మంటల మీద కాల్చుకు తింటారు. కొన్ని తీరప్రాంత తెగలు తాబేలు గుడ్డు నూనెను కరిగించి, ఆ తరువాత, ఆహారం కోసం ఉపయోగిస్తాయి. క్యూబా, శ్రీలంక, మలేషియాలో తాబేలు గుడ్డు వంటకాలు జాతీయంగా ఉన్నాయి. నిప్పు మీద వెదురులో కాల్చిన గుడ్లు, ఆమ్లెట్‌లు, సూప్‌లు కాల్చిన వస్తువులను తయారు చేయడంలో తాబేళ్లను విరివిగా వాడతారు. ఆహారం లేకుండా మాత్రమే కాకుండా, తాబేళ్లు నీరు లేకుండా కూడా చాలా కాలం జీవించ గలవు. వివిధ జాతుల తాబేళ్ల ఆయుర్దాయం ఒకదాని కొకటి భిన్నంగా ఉంటుంది. మారియన్ అనే తాబేలు 152 సంవత్సరాల వయస్సు వరకు, కొన్ని జాతులు అనుకూలమైన పరిస్థితులలో, 200 మరియు 300 సంవత్సరాల వరకు జీవించ గలుగుతాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా 300 జాతుల తాబేళ్లు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. తాబేళ్లు మానవులకు అతి తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు. వీటిలో కొన్నింటిని ఇళ్లల్లో పెంచు కోవచ్చు. ఎంచుకున్న రకానికి సంరక్షణ, ఎలాంటి ఆహారం అవసరమో తెలుసుకొని, పోషించు కోవచ్చు.

# ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళ

బచేంద్రి పాల్ అనే సాధారణ హిమాలయ గ్రామ యువతి, అసాధారణమైన లక్ష్యాన్ని గమ్యంగా చేసుకొని, దేశానికి గర్వకారణంగా నిలిచింది. మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్రలో నిలిచారు. ఆమె పర్వతారోహణ కేవలం ఒక భౌతిక ప్రయాణం కాదు, అది ఆమె సంకల్పానికి, ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఘనకథ. ఆమె జీవితం అనేకమంది యువతకు, ముఖ్యంగా యువతులకి, అసాధ్యమని కనిపించే కలలకూ రూపమివ్వాలనే సందేశాన్ని ఇస్తుంది. 1954 మే 24న ఉత్తరా ఖండ్ రాష్ట్రంలోని ఉత్తర కాశి జిల్లా నకురి అనే గ్రామంలో బచేంద్రి పాల్ జన్మించారు. ఆమె తండ్రి కిషన్ సింగ్ పాల్ ఒక చిన్న వ్యాపారి. తల్లి హన్స దేవి. ఐదుగురు పిల్లలలో బచేంద్రి మూడవది. బాల్యంలోనే ఆమెకు పర్వతాల పట్ల ప్రత్యేకమైన ఆకర్షణ ఉండేది. కొండల మీదకి ఎక్కడం, ప్రకృతిని అన్వేషించడం ఆమెకు చురుకైన అలవాటుగా మారి పోయింది. ఈ సాహస గుణమే ఆమెను ముందుకు నడిపించింది. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత డెహ్రాడూన్‌లోని డిఎవి కాలేజీలో ఎం.ఎ. పూర్తిచేశారు. ఆమెకు కేవలం చదువులో మాత్రమే కాదు, కరాటే, షూటింగ్ వంటి క్రీడల్లోనూ ప్రతిభ ఉంది. పర్వతారోహణలో ఆమెను అత్యుత్తమ శిక్షణ పొందేందుకు నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్, ఉత్తర కాశికి వెళ్లారు. అక్కడ ఆమెను అద్భుతమైన విద్యార్థిగా గుర్తించి పురస్కారాలు అందించారు. 1982లో గంగోత్రి I (21,900 అడుగులు) మరియు రుద్రగైరా (19,091 అడుగులు) శిఖరాలను అధిరోహించడం ద్వారా ఆమె తన సాహసాలకు నిజమైన ప్రారంభం ఇచ్చారు. ఈ విజయాలు ఆమెలో మరింత నమ్మకాన్ని పెంచాయి. 1984లో భారత ప్రభుత్వం "ఎవరెస్ట్ '84" అనే ప్రత్యేక పర్వతారోహణ దళాన్ని ఏర్పరచింది. మహిళలతో కూడిన ఈ బృందంలో బచేంద్రి పాల్ ఎంపికయ్యారు. అనేక వారాల పాటు జరిగిన శారీరక శిక్షణ, పరీక్షలు ఆమెకు సవాళ్లే అయినా, ఆమె సంకల్పాన్ని దిగమింగ లేక పోయాయి. చివరకు 1984 మే 23న తన 30వ పుట్టినరోజు ముందు రోజు – బచేంద్రి పాల్ 29,032 అడుగుల ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి దేశానికి ఒక గర్వకారణమైన ఘనతను అందించారు. ఆమె ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళ మాత్రమే కాక, ప్రపంచంలో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఐదవ మహిళగా కూడా గుర్తింపు పొందారు. ఈ యాత్ర అంత తేలికగా జరగలేదు. మంచు తుఫానులు, ఆకస్మిక వాతావరణ మార్పులు, కఠినమైన గాలులు ఆమెను పలుమార్లు వెనక్కి లాగినా, ఆమె లోపలి ధైర్యం, సంకల్పం ముందుకు నడిపించాయి. ఒకసారి శిఖరాన్ని చేరుకున్న తర్వాత, ఆమె కన్నీరు కార్చారు. అది గర్వ భరితమైన ఆనందానికి, దేశం కోసం చేసిన త్యాగానికి గుర్తుగా వెలిసిన కన్నీళ్లు. ఎవరెస్ట్ విజయంతో ఆమె జీవిత మార్గం పూర్తిగా మారింది. పర్వతారోహణ కేవలం ఆమె వ్యక్తిగత ప్రయాణంగా కాక, యువతకు స్ఫూర్తిగా మారే సాధనగా మారింది. టాటా స్టీల్ అడ్వెంచర్ ఫౌండేషన్ సంస్థకు ఆమె డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి, వేలాది మందికి శిక్షణ ఇచ్చారు. ఆమె ఆధ్వర్యంలో మహిళల ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమాలు, పర్వతారోహణ శిబిరాలు నిర్వహించ బడ్డాయి. 2008లో "మిషన్ గంగోత్రి" అనే ప్రచారం ద్వారా గంగోత్రి గ్లేసియర్ ప్రాంతంలో మహిళా సాధికారతపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమెకు అనేక గౌరవాలు, పురస్కారాలు అందించింది. 1984లో పద్మశ్రీ, 1986లో అర్జున అవార్డు, 1994లో నేషనల్ అడ్వెంచర్ అవార్డు, 2019లో పద్మ భూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక బహుమతులు ఆమె ఘనతను చాటిచెప్పాయి. అంతేకాదు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆమెకు "వీరతా పురస్కార్", "సాహస రత్న అవార్డు" లభించాయి. ఆమె జీవితానుభవాలను "ఎవరెస్ట్ – మై జర్నీ టు ది టాప్" అనే పుస్తకంగా కూడా రచించారు. ప్రస్తుతం ఆమె ప్రారంభించిన "బచేంద్రి పాల్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ అకాడమీ'' ద్వారా యువతకు శిక్షణనిచ్చేందుకు కృషి చేస్తున్నారు. బచేంద్రి పాల్ జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా భారతీయ మహిళలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమె చూపించిన దారిలో నడవాలనే తపన అనేక మందిలో రగిలిపోతుంది. ఆమె చూపించిన అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, జాతిని గర్వపడేలా చేసిన సేవలు – ఇవన్నీ కలిపి ఆమెను భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయి. ఆమె నామం, ఆమె సాధన, ఆమె విజయగాథ – ఇవన్నీ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి.

# విలక్షణ సినీనటుడు



చంద్రమోహన్ తన సహజమైన నటనతో, హాస్యంతో, హృద్యమైన పాత్రలతో అశేష ప్రేక్షక లోకాన్ని అలరించిన తెలుగు సినిమా నట దిగ్గజం. మల్లంపల్లి చంద్రశేఖర రావు అనే అసలు పేరుతో 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కల గ్రామంలో జన్మించిన ఆయన, తెలుగు సినిమా రంగంలో సుదీర్ఘమైన పయనాన్ని కొనసాగించారు. విద్యాభ్యాసం బాపట్ల వ్యవసాయ కళాశాలలో పూర్తి చేసిన అనంతరం ఏలూరులో కొంతకాలం పనిచేసిన ఆయన, చిన్ననాటి నుంచే నాటక ప్రియుడిగా, నటుడిగా తన ప్రతిభను మెరుగు పరచు కున్నారు. సినీ రంగంలో తనకంటూ స్థానం సంపాదించు కోవాలనే తపనతో మద్రాసు (ఇప్పటి చెన్నై) చేరి సినీ అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. 1966లో విడుదలైన "రంగుల రాట్నం" చిత్రం ద్వారా హీరోగా వెండితెరపై అడుగు పెట్టిన చంద్రమోహన్, తొలి ప్రయత్నం లోనే తనలోని అభినయ నైపుణ్యాన్ని చాటారు. ఆ చిత్రం అనంతరం కథా నాయకుడిగా 175కి పైగా చిత్రాల్లో, మొత్తం 932 సినిమాల్లో నటించి తెలుగు చలనచిత్ర చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందారు. చంద్రమోహన్ నటనకు ప్రధాన బలం... ఆయన హావభావాలు, స్వచ్ఛమైన తెలుగు పలుకుబడి, హాస్య నైపుణ్యం. 1978లో విడుదలైన "పదహారేళ్ళ వయసు'' చిత్రం ద్వారా ఆయనకు ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడి పురస్కారం లభించింది. ఆ సినిమాలో ఆయన హాస్యానికి యువత ప్రేమకథకు అర్థవంతమైన శ్రావ్యతను అందించిన తీరు చిరస్మరణీయమైంది. అలాగే "సిరిసిరిమువ్వ", "సీతామాలక్ష్మి", "శంకరాభరణం" వంటి చిత్రాలలో ఆయన నటన ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చేసింది. కొత్త కథానాయికలకు 'లక్కీ హీరో'గా పేరు తెచ్చుకున్న ఆయనతో కలిసి జయప్రద, శ్రీదేవిలు తమ కెరీర్ ప్రారంభించి అగ్ర తారలుగా ఎదిగారు. విభిన్న పాత్రల్లో మెరిసిన ఆయన హాస్య నటుడిగానే కాకుండా, విలక్షణ సహాయ పాత్రల్లోనూ తనదైన ముద్ర వేశారు. "అతడు" చిత్రంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేసిన పాత్రకు గాను 2005లో నంది అవార్డు లభించింది. అంతకుముందు 1987లో "చందమామ రావే" చిత్రం ద్వారా కూడా ఆయన నంది పురస్కారాన్ని అందుకున్నారు. వ్యక్తిగతంగా చంద్రమోహన్ జీవితం ఆత్మ విశ్వాసంతో కూడినది. జీవితంలో ఎదురైన ఎన్నో ఒడిదొడుకులను ధైర్యంగా ఎదుర్కొన్న ఆయన, సినీ రంగం లోని అనుభవాల ద్వారా ఆర్థికంగా, మానసికంగా చక్కగా నిలదొక్కు కున్నారు. భార్య జలంధర ప్రముఖ రచయిత్రిగా తెలుగు సాహిత్యంలో స్థానం ఏర్పరచుకున్నారు. ఆయన కుమార్తెలు మధుర మీనాక్షి, మాధవి తమ తమ రంగాల్లో ప్రావీణ్యం సాధించారు. చివరి రోజుల్లో చంద్రమోహన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 2023 నవంబర్ 11న గుండెపోటుతో హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన చివరి సినిమా 2017లో విడుదలైన "ఆక్సిజన్". తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు మాటల్లో చెప్పలేనివి. ప్రేక్షకులను నవ్వించే ప్రతి సన్నివేశంలో, కన్నీటి ముడి పెట్టే ప్రతి పాత్రలో చంద్రమోహన్ ఉన్నారు. ఆయన నటనలోని గంభీరత, హాస్యం, మనసును హత్తుకునే భావప్రకటన ఎన్నో తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. తెలుగు సినీ పరిశ్రమకు ఇది తీరని లోటు. కానీ ఆయన కల్పించిన కళామయ ప్రపంచం చిరకాలం వెలుగులారా మెరవనుంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్





అన్నపురెడ్డిపల్లి మే22ప్రుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించి రోగులు దగ్గర నుండి వివరాలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు
రక్త పరీక్ష కేంద్రంలో చేస్తున్న రక్త పరీక్షలను రికార్డులను తనిఖీ చేసినారు ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులను స్వయంగా పరీక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా స్థానిక వైద్యురాలు డాక్టర్ తన్మయి.ని సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రిలో కాన్పులను ఇంకా పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను ప్రణాళికలను తయారు చేసుకోవాలని తెలియజేసినారు .
జీతాలు లేని 104 విభాగ సిబ్బంది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట నందు 104 విభాగం కింద పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాలు రావడంలేదని మాకు కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉన్నదని సిబ్బంది వేదనతో డి ఎం అండ్ హెచ్ ఓ కి తెలియజేసినారు జీతాల చెల్లింపులు త్వరగా అయ్యేలాగా తగు చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చినారుఈనాటి కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్. స్థానిక వైద్యురాలు డాక్టర్ తన్మయి, పీహెచ్ఎన్ ఎస్తేరు రాణి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, ఎంఎల్ హెచ్పి హారిక, ఫార్మసీ ఆఫీసర్ ప్రసాదరావు,ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్ఠి,ఇఓ శరత్మ, మరియు శంకర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.....

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం గింజ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలి.

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది.**







ఖానాపురం మే22ప్రుదయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా బుధవారం కురిసిన అకాల వర్షంతో కొనుగోలుకు సిద్ధంగా ఉన్న రైతుల వరి ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం గింజ లేకుండా మద్దతు ధరతో ప్రభుత్వ%శీ% కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోనీ అకాల వర్షంతో తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి రైతులకు భరోసా మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ అకాల వర్షంతో రైతులకు తీరం నష్టం జరిగిందని తీరా అమ్ముకునే సమయంలో అకాల వర్షంతో వరి ధాన్యం తడిసి ముద్దై రైతులు అరిగోస పడుతున్నారని తెలుపుతూ, తడిసి ముద్దయిన వరి ధాన్యంను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తడిసిన ధాన్యంలో ఎలాంటి తరుగు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులలో దిగుమతి అయ్యే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలుపుతూ, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎక్కడ అని తెలుపుతూ, కనీస అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలనుగాని రైతులనుగాని సందర్శించిన దాఖలు లేవని తెలుపుతూ ఫంక్షన్లకు వివిధ రకాల కార్యక్రమాలకు హాజరయ్య తీరిక ఎమ్మెల్యేకు ఉంటుంది కానీ తడిసిన ధాన్యాన్ని సందర్శించి రైతులకు భరోసా కల్పించే టైం ఎమ్మెల్యేకు ఉంటలేదని ఆయన రైతుల పక్షాన ఆవేదన వ్యక్తం చేస్తూ, కనీసం సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన దాఖలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తూ. గత ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యంతో పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి ఎకరాకు పదివేల రూపాయల పరిహారం అందించి కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ%శీ% మద్దతు ధరతో కొనుగోలు చేశామని అలాగే వర్షాలు పడ్డా వెంటనే సంబంధిత మండల నాయకత్వం ఆధ్వర్యంలో తడిసిన ధాన్యాన్ని సందర్శించి అట్టి రైతులకు భరోసా కల్పించి మీ వెంట మేము ఉన్నామని రైతులకు ధైర్యం కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ నాయకత్వందని తెలుపుతూ. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి నాయకులకు కమిషన్ల మీద ఉన్న ప్రేమ తడిసిన రైతుల వరి ధాన్యం మీద లేదని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా తడిసిన వరి ధాన్యం గింజ లేకుండా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అలాగే సన్నధాన్యానికి బోనస్ ఇస్తామన్నారు బోనస్ బోగస్ అయిందా అని కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని మంత్రులను ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, నాయకులు రెడ్డి నాగార్జున్ రెడ్డి, బోడ పూలునాయక్, బొప్పిడి పూర్ణచంద్రావు, వెజెల్ల కిషన్ రావు, పరుచూరి నరేంద్ర, జాటోత్ రమేష్ బందారపు శ్రీనివాస్ గౌడ్, ఉప్పు రాజు, దేవినేని ప్రసాద్, తూనం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మావోయిస్టు కేంద్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు తో పాటు మరో 26 మంది ఆదివాసీల బూటకపు ఎన్కౌంటర్ లని ఖండిస్తున్నాం



పినపాక నియోజకవర్గం ,మే22ప్రుదయం ప్రతినిధి): సిపిఐ మావోయిస్టు కేంద్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావుతో పాటు మరో 26 మంది ఆదివాసీల బూటకపు ఎన్కౌంటర్ ను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం పాల్వంచలో నటరాజ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. కామ్రేడ్ నంబాల కేశవరావుకి బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన అమరవీరులకు సంతాపం తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం,నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం,ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తూ ఈ దేశానికి నిజమైన దేశభక్తులుగా నిలిచిన నక్సలైట్లను బూటకపు ఎన్కౌంటర్ ల పేరుతో కాల్చి చంపుతున్నారని ఇది ఎలా ప్రజాస్వామ్యం అవుతుందో ప్రజలే తెలపాలని వారన్నారు. మరోపక్క పహల్గామ్ యుద్ధం జరిగితే రెండు దేశాల ప్రజలకు నష్టం ఉండొద్దని శాంతి నెలకొల్పాలని భావించి యుద్ధం విరమించిన, కనీసం పహల్గాం ఉగ్రవాదుల ఆచూకీ కూడా కనుక్కోలేని ఈ దేశ పాలకులకు ఈ దేశంలో హక్కుల కోసం కొట్లాడుతున్న మన దేశ పౌరులను మన దేశ పాలకులే ఎన్కౌంటర్ ల పేరుతో చంపుతుంటే ఈ దేశంలో శాంతి ఎక్కడ ఉందో వారి తెలపాలని ఆయన అన్నారు. మావోయిస్టు మరోపక్క శాంతి చర్చలకు సిద్ధమని 6 నెలలు కాల్పుల విరమణ చేస్తామని ప్రకటించినప్పటికీ కావాలనే బిజెపి ప్రభుత్వం వెంటాడి వేటాడి నరరూప రాక్షసులుగా వ్యవహరిస్తూ నక్సలైట్ల అంతంగా హత్యలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ దేశంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తే అసలు ఈ ప్రశ్నించే గొంతుకలు ఎందుకు ఉంటాయో ఈ పాలకులకు అర్థం కావడం లేదా అని ఆయన అన్నారు. ఆపరేషన్ కగార్ ను తక్షణమే రద్దు చేయాలని మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని వారు కోరారు. కామ్రేడ్ నంబల కేశవరావు అతి చిన్న వయసులోనే మావోయిస్టు పార్టీలోకి వెళ్లి ఆ ఉద్యమం కోసం ఆదివాసీల హక్కుల కోసం చదివిన చదువులను ఉన్నత కుటుంబాలను పక్కకు పెట్టి ఉద్యమంలో పని చేశాడని ఈ త్యాగదనుల ఆశయాల సాధనలో మనమంతా పోరాడాలని ఈ దేశాన్ని మనమే కాపాడుకోవాలని పాసిజానికి వ్యతిరేకంగా నిలబడాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై శ్రీను ఎం వెంకటేశ్వర్లు మహేష్ నాగేష్ లక్ష్మి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు.

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



ఖానాపురం ,మే22ప్రుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని పై బస్టాండు ఆవరణలోని హనుమాన్ విగ్రహం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని మాల ధరించిన హనుమాన్ స్వాములు మండల దీక్ష 41 రోజు, అర్ధమండల దీక్ష 21 రోజు కఠోర దీక్షలు పూర్తిచేసుకుని హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాలతో పాటు ఆయా ఆలయాలలో మాల విరమణ చేస్తున్న హనుమాన్ స్వాములకు భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, నాయకులు రెడ్డి నాగార్జున్ రెడ్డి, బోడ పూలునాయక్, బొప్పిడి పూర్ణచంద్రావు, జాటోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

**జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్.**





నారాయణపేట టౌన్ మే 22 (ప్రుదయం ప్రతినిధి) :అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి ఉత్సవంలో పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళిత సమాజోద్ధరణ, అంటరానితనం, మహిళల, బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారని, జోగిని వ్యవస్థను తొలగించడానికి పాటుపడ్డారని అన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, ఆర్డీవో రామచందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి, ఎస్. సి. కార్పొరేషన్ ఈ. డి. అబ్దుల్ ఖలీల్, డి పి ఆర్ ఓ రషీద్, ఏవో జయసుధ,వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఎస్పీ కార్యాలయంలో.....
దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి ఎస్పీ యోగేష్ గౌతమ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు. స్వతంత్రం రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు, అసమానతలు, మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని కొనియాడారు. జోగిని,దేవదాసి వ్యవస్థలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ ఎస్ ఐ లు శివశంకర్, మద్దయ్య, డిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్ కార్యాలయా సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం ...

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి**





రాయపర్తి మే 22 (ప్రుదయం ప్రతినిధి ):మండలం, మొరిపిరాల, ఆర్ఎన్ఆర్ కాలనీ గ్రామాలలో నూతనంగా సిసి రోడ్, సురక్షిత మంచినీటి వాటర్ ప్లాంట్ ను స్థానిక నాయకులతో కలిసి పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మొరిపిరాల, శివరాంపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి , ఝాన్సీ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింఛీ, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డిమాట్లాడుతూనియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు తీసుకురావాలని అన్నారు, రోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యతలో రాజీ ఎక్కడ రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలుచేపడుతున్నట్లు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరికీ అందిస్తామని,పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, రాబోయే స్థానిక సంస్థల గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య , కుందూరు రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఊగ మునిత, కాంచనపల్లి వనజరాణి, యూత్ మండల అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,గ్రామ పార్టీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా మే22ప్రుదయం ప్రతినిధి): దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపుమాపేందుకు పోరాటం చేశారని తెలిపారు. దళిత ఉద్యమ పితామహుడుగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను భావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# అకాల వర్షం గాలి దుమారంతో రెండు ఇండ్ల పైకప్పులు నేలమట్టం.

**సుమారుగా బాధితులకు లక్ష రూపాయలు అస్తి నష్టం.**



హైదరాబాద్,మే22ప్రుదయం పతినిధి): బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీను.
బుధవారం కురిసిన అకాల వర్షం గాలి దుమారంతో మండలంలోని ధర్మరావుపేట గ్రామ శివారు బాలుతండాలోనీ గుగులోతు సేవియా, గూగులోతు శంకర్ రెండు ఇండ్ల పైకప్పులు నేలమట్టం అయిపోయి బాధిత కుటుంబాలకు సుమారుగా లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఓబిసి సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీను బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి బాధితులకు మనోధైర్యం కల్పించి సంఘటనకు సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకుని బాధితుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా సహాయం అందే విధంగా చూస్తానని బాధ్యతలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య లాలు, నాయకులు తండావాసులు బాలకృష్ణ, భరత్, వీరన్న, నాను, కిరణ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## తనుశ్రీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అవ్వ తాతలు ఉరుకుందరావు, ఇందిరా బాయ్



(గద్వాల మే 22 (వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలానికి చెందిన పాతపాలెం గ్రామానికి చెందిన కటికే వినోద్ కుమార్, పల్లవి బాయ్ దంపతుల మొట్టమొదటి ముద్దుల గారాల కూతురు పుట్టినరోజు సందర్భంగా తనుశ్రీ మూడవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులను ప్రసాదించాలని ఆభగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక నాల్గవ సంవత్సరంలో అడుగు పెట్టిన తనుశ్రీకి శుభాకాంక్షలు తెలియచేసిన అవ్వ తాతలు ఉరుకుందరావు, ఇందిరా బాయ్ పిన్ని నాగేశ్వరి మేనమామలు హీరోజి వీరేష్ తెలియజేశారు.

## విద్యుత్ ఘాతంతో దుక్కిటి ఎడ్ల మృతి



జయశంకర్ భూపాలపల్లి మే 22(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామ శివారులో విద్యుత్ ఘాతంతో 8 దుక్కిటి ఎడ్లు మృతి చెందాయి గురువారం ఉదయం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కోరిపల్లి లింగారావు, మేసినేని లక్ష్మాకర్ రావు, పిడుగు శ్రీనివాస్, పిన్నింటి ప్రభాకర్ రావు,కొరుపెల్లి ప్రవీణ్ రావు, కొరిపెల్లి తిరుపతిరావు, వేసినేని సంపత్ రావు, బొమ్మపూర్ గ్రామానికి చెందిన కోడెల చంద్రయ్యలకు చెందిన ఎనిమిది దుక్క టి ఎడ్లు బొమ్మాపూర్ గ్రామ శివారులోని పంట చేలలో ప్రమాదవశాత్తు విద్యుత్ గతంతో మృతి చెందినట్లు బాధిత రైతులు తెలిపారు ప్రమాదవశాత్తు ఆరు లక్షల విలువచేసే దుక్కిటి ఎడ్లు మృతి చెందాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వంతోపాటు అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం అందించాలని కోరారు.

## ఘనంగా హనుమత్ జయంతి ఉత్సవాలు



వేల్లచెరువు/హుజూర్ నగర్ వే22(వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి 55 అడుగుల పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయము నందు హనుమత్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకములు, అర్చనలు నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించడం జరిగింది. అనంతరం స్వామి వారికి కళ్యాణం నిర్వహించడం జరిగింది.కళ్యాణం జరిగిన తర్వాత మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

హనుమత్ జయంతికి సహకరించిన దాతలకు, భక్తులకు దేవాలయ చైర్మన్ శెట్టి రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి సుదర్శన్ మోహన కృష్ణమాచార్యులు, బింగి కృష్ణ ప్రసాద్, భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ.

యెహోవాయీరే చర్చి పాస్టర్ స్వామి.



ఖానాపురం మే22(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ చేసినట్లు యెహోవాయీరే చర్చి పాస్టర్ స్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో పరశురాము, చిరంజీవి, శ్రీకాంత్, ఎల్లయ్య, ప్రేమ్ సాగర్, మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ మే 22 (వుదయం ప్రతినిధి) వర్షాకాలంలో ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి వర్షాకాలం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లు కల్వర్టులు వాటి పటిష్టతపై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఎలాంటి నష్టం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి విద్యుత్ స్తంభాలు వైర్లు తదితర వాటిపై సమీక్షించుకోవాలన్నారు. డిపిఓ గ్రామపంచాయతీ పరిధిలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పాత ఇళ్ళను గుర్తించి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. వ్యవసాయ శాఖ సంబంధిత పంటలపై నివేదికలు తయారు చేయాలన్నారు. ఎరువులు యూరియా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సిపిఓ ఇరిగేషన్ వారు రిపోర్ట్ పంపాలన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ గత సంవత్సరం మద్దూరు మరికల్లో వర్షాలు అధికంగా నమోదు కావడం వల్ల వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అందరూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందరు అధికారులు అలెర్ట్ గా ఉండాలి, అందరు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు జడ్. పి. సి. ఈ. ఓ.సి. పి. ఓ.ఇరిగేషన్ అధికారులు, పి ఆర్. అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డిఎంహెచ్వో, డిపిఓ,విద్యుత్ శాఖ,డి ఏ ఓ మున్సిపల్ కమిషనర్, ఎ. ఓ. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



నారాయణపేట టౌన్ మే 22 (వుదయం ప్రతినిధి) పట్టణంలోని లక్ష్మి గణపతి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను 2రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు విద్యాధర్ దీక్షిత్ మంత్రోచ్చారణాలతో గణపతి పూజ జలాదివాసం, దాన్యాదివాసం, శయాదివాసం, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిస్టాపన, ప్రాణప్రతిష్ట, హనుమాత్ హోమం, పూర్ణాహుతి, నైవేద్యం, మహా మంగళహారతి, అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈకార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్, గౌరి శంకర్, అనిల్ గైక్వాడ్, విష్ణువర్ధన్ రెడ్డి, అశ్విన్ డగె,బట్టి బాల్ చందర్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



ఖానాపురం మే22(వుదయం ప్రతినిధి): అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి మద్దతు ధరతో ఎలాంటి తరుగు కటింగ్ లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి రైతులకు సంబంధించిన పలు విషయాలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి దొంతి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిని నియోజకవర్గ ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గంలోనీ అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం తడిసి ముద్దయిందని మంత్రికి వివరిస్తూ అట్టి రైతుల తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మంత్రికి నియోజకవర్గ రైతుల ప్రజల పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు

ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల నిర్వహణలో సర్కారు విఫలం

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి మే 22(వుదయం ప్రతినిధి) అత్యంత ప్రతిష్టాతక్మకంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించాల్సిన సరస్వతీ పుష్కరాల నిర్వహణలో సర్కారు పూర్తిగా విఫలం అయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా గురువారం గోదావరినదిలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ – శైలజ దంపతులు పుష్కరస్నానం ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకు ముందు పుష్కరాల విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాల నిర్వహణపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అంటున్నారని, కానీ సామాన్యులతో పాటు సాధువులు సైతం మాట్లాడుతున్న తీరును చూస్తే అర్థం అవుతుందన్నారు. పుష్కరాల నిర్వహణలో వసతులు కరువయ్యాయని, కాళేశ్వర క్షేత్రానికి చెడ్డ పేరు వస్తుందని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. పుష్కరాల సందర్భంగా విధి నిర్వహణలో ఉండే సిబ్బందికి కనీస వసతులు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విధుల్లో ఉన్న 70మంది పంచాయతీ కార్యదర్శులకు ఒక్క పాఠశాల కేటాయించారని, అందులో కేవలం ఒక్కటే బాత్ రూం ఉందని ఆయన అన్నారు. భక్తుల కోసం షమీయానాలు ఏర్పాటు చేయగా అవి గాలివానకు కొట్టుకుపోతే రైతు వేదికలో ఏర్పాటు చేశారని, అక్కడ సైతం కనీస సౌకర్యాలు లేవన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన సరస్వతీ పుష్కరాలను మంథని ఎమ్మెల్యే, ఆయన సతీమణి ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీలు నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. పుష్కరాల సందర్భంగా సాక్ష్యాత్తు పార్లమెంట్ సభ్యుడినే అవమానపర్చారని,ఆనాడు ఈనాడు ఎంపీ విషయంలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే విధి నిర్వహణలో బాగంగా గంగారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మంథని శ్రీనివాస్ వడదెబ్బతో మృతి చెందాడని, అలాగే విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ సైతం అనారోగ్యానికి గురయ్యాడని ఆయన గుర్తు చేశారు. విధి నిర్వహణలో పంచాయతీ కార్మికుడి మృతిపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని, కనీసం ఒక్క రూపాయి ప్రకటించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం పంచాయతీ కార్మికుడి మృతిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ బీసీల చావులంటే మంథని ఎమ్మెల్యేకు ఇంత చులకనా అని ఆయన అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మంతెన శ్రీనివాస్ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సరస్వతీ పుష్కరాల సందర్భంగా స్థానికులకు అవకాశం కల్పించకపోవడం విడ్డూరమని, వారిని అడ్డుకోవడం ఏంటన్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్ర ప్రతిష్టను ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీనే తగ్గించారని ఆయన విమర్శించారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది లేకుండా చూశామని ఆయన గుర్తు చేశారు. సరస్వతీ పుష్కరాల్లో సామాన్యులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని, సిబ్బందికి వసతులు లేవని, ఎంపీపై కులవివక్ష చూపి అవమానపర్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అత్యంత ప్రతిష్టాత్మంగా సరస్వతీ పుష్కరాలను నిర్వహించి ఈ ప్రాంత పేరును నిలబెట్టాల్సిన వారే పుష్కరాలను నిర్వీర్యం చేసి ప్రతిష్టను తగ్గించారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్, వెన్నెపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు కేదారి గీత, తోపాటు నాయకులు కార్యకర్తలు పుట్ట మధు అభిమానులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా,మే22(వుదయం ప్రతినిధి): 72వ ప్రపంచ అందాల పోటీల్లో పాల్గొంటున్న సుందరిమణులు గురువారం ఉదయంమాదాపూర్ లోని శిల్పారామం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌సి.నారాయణ రెడ్డి ప్రపంచ సుందరీమణులకు శిల్పారామం ప్రధాన ద్వారం వద్దస్వాగతం పలికారు. బంజారా నృత్యాలతో, మొక్కలతో అందాల భామలకు స్వాగతంపలికారు. తదుపరి సుందరిమణులు మహిళలతో బతుకమ్మ ఆడారు. శిల్పారామంలోస్టాల్స్ ను తిలకించి నృత్య ప్రదర్శనలతో కోలాహలంగా ఆటలు ఆడారు. మహిళాశక్తి బజారులో స్టాల్స్ ను రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిసీతక్కతో కలిసి అన్ని స్టాల్స్ ను తిలకించారు. మహిళా శక్తి గురించి, మహిళగ్రూప్ ల గురించి వారు సాధిస్తున్న విజయాల గురించి సెర్ఫ్ సీఈవో దివ్యప్రపంచ సుందరీమణులకు వివరించారు. అనంతరం శిల్పారామంలో కుండలు తయారు చేయువిధానాన్ని నిర్వాహకులు సుందరీమణులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సెర్ఫ్ సీఈవో దివ్యశిల్పారామం ఇంచార్జ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో పకడ్బందీ ఏర్పాట్లు...

**భక్తులకు సకల సౌకర్యాలు...**
**అధికారులంతా సమన్వయంతో పని చేయాలి...**
**ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి...**
**ఆధ్యాత్మికత వెల్లువిరియాలి...**
**ప్రశాంతంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు సాగేలా సహకరించాలి...**
**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**
**హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా కొండగట్టులో ఏర్పాట్ల పర్యవేక్షణ..**
**భక్తుల రద్దీ... ఏర్పాట్ల విషయంలో అధికారులకు కీలక సూచనలు...**
**అర్ధరాత్రి వరకు కొండగట్టు లోనే జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





జగిత్యాల మే 22 (వుదయం ప్రతినిధి) ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు అధికారులు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు కొండగట్టు అంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట్ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమన్ జయంతినీ పురస్కరించుకొని బుధవారం అర్ధరాత్రి వరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పర్యవేక్షించారు


ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల భారీ రద్దీ నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి ఆదేశించారు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లను సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు భక్తుల రద్దీతో నేపథ్యంలో అర్ధరాత్రి వరకు కలెక్టర్ అక్కడే ఉండి ఏర్పాట్లను తనిఖీ చేశారు తాగునీటి కేంద్రాలు వైద్య శిబిరాలు ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఎప్పటికప్పుడు త్వర త్వరగా వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు పోలీస్ అధికారులు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు కొండగట్టుకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మికత వెల్లువిరిసేలా స్వామివారి దర్శనం సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం కోనేరులోని నీటిని ప్రతి మూడు గంటలకు ఒకసారి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని పేర్కొన్నారు కొండగట్టులో అద్భుతంగా స్వామివారి దర్శనం జరిగిందనే అనుభూతి భక్తుల్లో కలిగించాలని సూచించారు పోలీస్ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయంలో భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా హనుమాన్ పెద్ద జయంతి భక్తులు అత్యంత వైభవంగా జరుపుకునేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు అందుకోసం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఇందుకు ప్రతి ఒక్క అధికారి సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డీఎస్పీ దుర్యేటి రఘు చందర్ డిపిఓ మదన్ మోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నేటి తరం కమ్యూనిస్టులకు మందడపు నాగేశ్వరరావు ఆదర్శం: సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్




మధిర మే 22 (వుదయం ప్రతినిధి) పేద ప్రజల కష్టాలు గుర్తించి వారి పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించటం ద్వారా మందడపు నాగేశ్వరావుజననేతగా ఖ్యాతిపొందారని,అయనఅందించిన నిస్వార్థ సేవల ఫలితంగానే మధిర పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు.గురువారం మండల పరిధి మల్లవరం గ్రామంలో మాజీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మల్లవరం మాజీ ఎంపిటిసి మందడపు నాగేశ్వరరావు నాలుగోవ వర్ధంతి మల్లవరం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.తొలుత సిపిఐ నాయకులు బీసీ కాలనీ,మల్లవరం సర్కిల్లో ఉన్న మందడపు నాగేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం మదుపల్లి లక్ష్మణ్,సట్టు అశోక్ అధ్యక్షత జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా,మల్లవరం ఎంపీటీసీగా నాగేశ్వరరావు యెనలేని సేవలందించారని,పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసంశ్రమించారన్నారు.అనునిత్యం పేదల అభ్యున్నతి,సంక్షేమం కోసం పరితపించేవాడని,ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు.ప్రజలను,యువ కమ్యూనిస్టులను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని,ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను నాగేశ్వరరావు మరింత పెంచారన్నారు.ఈ వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,మందడపు నాగేశ్వరరావు సతీమణి రాణి,సిపిఐ మండల కార్యదర్శి ఊట్లకొండలరావు,సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ రహీం,మచ్చ వెంకటేశ్వరరావు,జల్లా బ్రహ్మం,సిపిఐ మల్లవరం గ్రామ శాఖ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# విత్తనాల సీజన్ ప్రారంభమైంది. రుణమాఫీ రైతు భరోసా ఎక్కడ: సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




మధిర, మే 22 (వుదయం ప్రతినిధి) రైతులు విత్తనాలు దుక్కులు దున్నేందుకు ప్రభుత్వం ఇస్తానన్న రుణమాఫీ రైతు భరోసా ఎక్కడ అని, ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రశ్నించారు. గురువారం సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ సమావేశం శీలం నరసింహారావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డబ్బులు లేవంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం చాలా దురదృష్టకరమని అన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి డబ్బులు లేవనడం ఇతర రంగాలకు డబ్బులు మళ్ళించడం ఖర్చు చేయడం ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి తమ ఖర్చులు తగ్గించుకున్నారా? ఆడంబరాలు ప్రభుత్వ అనవసర ఖర్చులు తగ్గించలేదు కాబట్టి రైతుల, కూలీలకు ఇచ్చిన హామీలను తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో దొండపాటి నాగేశ్వరరావు, మందా సైదులు, బట్టు పురుషోత్తం, కిలారి సురేష్, రాచబంటి రాము, పాపినేని రామనసయ్య తదితరులు హాజరయ్యారు.

# మండల వనరుల కేంద్రానికి చేరుకున్నా ఉచిత పాఠ్య పుస్తకాలు



జయశంకర్ భూపాలపల్లి మే 22(వుదయం ప్రతినిధి) ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుంచి ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలు జిల్లా పంపిణీ కేంద్రం నుండి మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రానికి చేరుకున్నాయని మండల ఇంచార్జి విద్యా శాఖ అధికారి ప్రకాష్ బాబు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన తెలుగు, ఆంగ్లము ఉర్దూ, మాధ్యమాలకు చెందిన పాఠ్య పుస్తకాలు మండల కేంద్రానికి చేరుకున్నాయని,వాటిని పాఠశాలలు పున ప్రారంభమునకు ముందే అన్ని పాఠశాలలకు పంపిణీ చేసి,జూన్ 12 తేదీన విద్యార్థులకు పంచెలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని తగు సూచనలు చేయడం తెలిపారు.

# 1994లో ఝాన్సీ రెడ్డి రాజకీయాలలో ఎక్కడ?

## మండల పార్టీ అధ్యక్షులు మునవత నర్సింహ నాయక్





రాయపర్తి మే 22 (వుదయం ప్రతినిధి): రాజకీయాలలో 1983 లో ప్రారంభమైన రాజకీయ చరిత్ర కలిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూ తొర్రూర్ లో కాంగ్రెస్ పార్టీనాయకులు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు గెలిచినా ప్రతి ఎన్నికలలో మా ఝాన్సీ రెడ్డి డబ్బులతో గెలిచినట్టు చెప్పుకొచ్చినారు.ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే గా, వరంగల్ నుండి ఒకసారి ఎంపీ గా గెలిచినా సందర్భంలో ఈ ఝాన్సీ రెడ్డి ఎవరు, ఎక్కడ ఉన్నారు.పాలకుర్తి నియోజకవర్గం లో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో జరిగిన సమగ్ర అభివృద్ధి పనులపై కాంగ్రెస్ నేతలు దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా ?ఇప్పటికి అయిన దమ్ము ఉంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మెజారిటీ స్థానాలను గెలవడం లో పోటీ పడండి.ఇప్పటికైనా ఎమ్మెల్యే నియోజకవర్గం లో భారీ మెజారిటీ తో గెలిచినం అని చెప్పుకొని తిరుగడం కాదు.నియోజకవర్గం లోని రైతుల వడ్లు కల్లాలలో ఉన్నాయి సమయానికి కొని, అభివృద్ధి పనులు చేసి చూపండి.ప్రతి సారి మా నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శిస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికులగా పనిచేయాడనికి ఎప్పటికి సిద్ధంగా ఉన్నాం, ప్రజల పక్షాన కొట్లాడటానికి సిద్ధంగా ఉన్నాం అని మరొకసారి హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ సర్పంచ్ లు చిన్నల లక్ష్మి నారాయణ, గజావెల్లి ప్రసాద్, డైరెక్టర్ గబ్బేట యాకయ్య,బీఆర్ఎస్ మండల నాయకులు భాషబోయిన సుధాకర్, కంది ప్రభాకర్, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, మైస వెంకటేశం, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తిరంగా యాత్రను విజయవంతం చేయండి




నారాయణపేట టౌన్ మే 22 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 23 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే భారతీయుల తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. ఆపరేషన్ సింధూరతో దేశ శక్తి ప్రపంచానికి చాటి చెప్పిన త్రివిధ దళాలకు సెల్యూట్ చేసేందుకు జిల్లా కేంద్రంలో పార్టీలకతీతంగా నిర్వహించే ఈ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సెంటర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గడువు తీరిన వస్తువులు అమ్మితే కఠిన చర్యలు..






రామకృష్ణాపూర్/మే ,మే22వుదయం (ప్రతినిధి): గడువు ముగిసిన తినుబండారాలు గాని, వస్తువుల పై ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దరాగడిలో గడువు ముగిసిన బ్రెడ్ అమ్మిన కనకదుర్గా కిరాణం యజమానిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానేష్ ఫిర్యాదు చేయడంతో అట్టి కిరాణా షాప్ ను మున్సిపల్ అధికారులు గురువారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సదురు షాప్ లో కాలం చెల్లిన తినుబండారాలను అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దుకాణంలో తనిఖీ చేయగా మరిన్ని వస్తువులు కూడా బయటపడ్డాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని గడువు ముగిసిన వస్తువులను విక్రయించిన, అలాగే అధిక ధరలకు అమ్మినట్లయితే స్థానిక ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు. తనిఖీ చేసిన వారిలో మున్సిపల్ సిబ్బంది సంతోష్ ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్




కోరుట్ల మే 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కోరుట్ల పట్టణానికి చెందిన 9 లక్షల 67 వేల రూపాయల విలువ గల 35 సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అలాగే కోరుట్ల మండలానికి చెందిన ఐదు లక్షల ఇరవై వేల రూపాయల విలువగల 19 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు మొత్తం 14 లక్షల 87 వేల రూపాయల విలువగల 54 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ కోరుట్ల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తోట నారాయణ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు నాయకులు ఫహీమ్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# భద్రాది రాముని వద్దకు తరలి వెల్లిన హనుమాన్ స్వాములు.


హనుమాన్ స్వాముల మాల విరమణ.





ఖానాపురం ,మే22వుదయం (ప్రతినిధి): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా హనుమాన్ మాల ధరించిన స్వాములు మండల దీక్ష 41 రోజు,
అర్ధ మండల దీక్ష 21 రోజు, 11 రోజులు కటోర ఉపవాస దీక్షలు అనంతరం గురువారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాలలోని అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి హనుమాన్ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టి పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు హనుమాన్ స్వాముల ఆశీర్వాదం తీసుకొని వారికి తోచిన పండు పలం కానుకలను స్వామికి సమర్పించి స్వామి ఆశీర్వాదం తీసుకొని నిండు మనసుతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్వాములను దీవించి స్వాములు ఆలయం నుండి ఇరుముడి నెత్తిన పెట్టుకొని భద్రాది రాముని వద్దకు తరలి వెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ స్వాములు ఇరుముడి విరమణ చేస్తున్నట్లు మండల దీక్ష 41 రోజు, అర్థ మండల దీక్ష 21 రోజు, 11 రోజులు కఠోర దీక్షలు చేసిన స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు వెంకటేష్ స్వామి, రాజకుమార్ స్వామి, శ్రీధర్ స్వామి, శ్రీనుస్వామి, కార్తీక్ స్వామి, అనిల్ స్వామి, లిక్కస్వామి, శ్రీమాన్ స్వామి, వెంకటేశ్వర్లు స్వామి, నాగయ్యస్వామి, సతీష్ స్వామి, పూర్ణస్వామి, హరీష్ స్వామి తోపాటు తదితర స్వాములు పాల్గొన్నవారు.


# డిజిటల్ ఎక్స్రే మిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఖానాపూర్, మే 22(వుదయం విలేకరి) ఖానాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ ఎక్స్రే మిషన్ ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతోనే ఎక్సరే సెంటర్ ను ప్రారంభించామని పేర్కొన్నారు.డాక్టర్లు ఎప్పటికప్పుడు స్టోర్ రూంలో భద్రపరచిన మందులను పరిశీలించాలని,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై అంకితమవ్వాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం పని చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతర సందర్భంగా మున్సిపల్ ద్వారా ఏర్పాట్లు చేపట్టాలి...

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన గంగపుత్ర సంఘం సభ్యులు...



జగిత్యాల మే 22 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల పట్టణ పురానిపేట బోయవాడ బీట్ బజార్ వాణి నగర్ కు చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు గంగమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో టెంట్లు చలువ పందిళ్లు లైటింగ్ కుర్చీలు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ గంగమ్మ తల్లి బోనాల జాతరకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు గంగపుత్ర సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# సరస్వతి పుష్కరాల్లో భక్తుల రద్దీ



జయశంకర్ భూపాలపల్లి మే 22(వుదయం ప్రతినిధి) సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు.భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 22 (వుదయం ప్రతినిధి ):మండలం గన్నరం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎండీ యాకుబ్ కుమారుడు ఎండి బషీరోద్దీన్ – సానియా వివాహ వేడుక కక్కిరాలపల్లి గ్రామంలో జరుగగా ఈ వివాహ వేడుకలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్,స్థానిక నాయకులు ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటాచారి మాజీ సర్పంచ్ పెద్దాపురం,యూత్ నాయకులు సాంబాశివ, తదితరులు పాల్గొన్నారు..

# భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలు

కరీంనగర్, మే22వుదయం (ప్రతినిధి): కరీంనగర్ పట్టణ కేంద్రంలో మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి ఉత్సవాలలో సూడా చైర్మన్ తో కలిసి గురువారం పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. భాగ్యరెడ్డి వర్మ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ంలో పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. స్తానన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేపట్టిన చర్యలు భేష్





జయశంకర్ భూపాలపల్లి మే 22(వుదయం ప్రతినిధి) : వర్షం కారణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేపట్టిన చర్యలు భేష్ అని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఎస్పీ కిరణ్ ఖరే ను అభినందించారు. గురువారం కాళేశ్వరం వచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ వర్షం వల్ల పుష్కర స్నానాల కు వచ్చే భక్తులకు ఇబ్బంది రాకుండా చేసిన ఏర్పాట్లు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం కాళేశ్వరంలో కురిసిన అకాల భారీ వర్షం కారణంగా రహదారులు బురదమయమై, సరస్వతీ పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు రవాణా, పార్కింగ్, ట్రాఫిక్ సౌకర్యాలలో తాత్కాలిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ కు ఇబ్బంది రాకుండా పరిస్థితిని సమీక్షించి, బురద మయమైన ప్రాంతాలలో వాహనాల రవాణాకు ఇబ్బందులు లేకుండా చేపట్టిన చర్యలను ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అభినందించారు. తాత్కాలిక బస్ స్టాండ్ నుండి సరస్వతీ ఘాట్ వరకు మరియు దేవాలయ పరిసరాల వరకు భక్తులకు ఉచిత షటిల్ బస్ సేవలను పునరుద్ధరించి, భక్తులకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకున్నందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భక్తుల సౌకర్యం కోసం తీసుకున్న చర్యలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. భక్తులు ఉచిత రవాణా సేవలను సద్వినియోగం చేసుకుని పుష్కరాలను శాంతియుతంగా, సౌకర్యవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



జగిత్యాల మే 22 (వుదయం ప్రతినిధి) భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ దళిత ఉద్యమానికి పునాదులు వేసిన ప్రముఖ సంఘ సంస్కర్త హైదరాబాద్ సంస్థానంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం విద్యా అభివృద్ధి దురాచారాల నిర్మూలన వంటి అనేక రంగాల్లో మార్గదర్శకంగా నిలిచిందన్నారు మొదట దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారు జగన్మిత్రమండలి మన్యసంఘం సంఘసంస్కార నాటకమండలి అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషి చేశారు ఆయన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మే 22న ఆయన జయంతిని నిర్వహిస్తున్నామన్నారు భాగ్యరెడ్డివర్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు ఆర్ఎస్ఐ రమేష్ డిపిఓ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పదవ తరగతిలో ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంత్రి సీతక్కచె సన్మానం.

**తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్**

ఖానాపురం మే22వుదయం ప్రతినిధి): 2024 2025 సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ లోని అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అకాడమిక్ సక్సెస్ మీట్"లో భాగంగా బుధవారం హైదరాబాదులోని బంజారాహిల్స్ కొమరం భీమ్ ఆదివాసి భవన్లో గిరిజన గురుకులలోని, ఆశ్రమ పాఠశాలలోని 100% ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రామీణ మరియు పంచాయతీ రాజ్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) విద్యార్థులకు మెడల్స్ ప్రశంసాపత్రలతో ఘనంగా సన్మాని ంచిన సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 100% ఫలితాలు సాధించి సైనిక్ స్కూల్ పేరు నిలబెట్టినందుకుగాను విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.






# సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్‌కు సీఐటీయూ నుండి ఆర్థిక సహాయం



పెద్దపల్లి జిల్లా:కాల్వ ,మే 22(వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబానికి సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూ. 32,600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం గురువారం చిన్న రాతిపల్లి గ్రామంలో బందెల రాజశేఖర్ ఇంటి వద్ద నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సింగరేణి కార్మిక ఉద్యమ నేత పర్స సత్యనారాయణ 10వ వర్ధంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమంగా ఈ ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల నుండి సేకరించిన విరాళాలను ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అందించడం జరిగింది అని పేర్కొన్నారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, బందెల రాజశేఖర్ విద్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ ద్వారా చురుకైన పాత్ర పోషించారని, తరువాత ప్రజాశక్తి, నవతెలంగాణ దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారని చెప్పారు. ఇలాంటి ఉద్యమస్ఫూర్తి కలిగిన కుటుంబానికి ఆర్థిక సహకారం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి, మెండే శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు యం. రామాచారి, సిపెల్లి రవీందర్, నాయకులు మేదరి సారయ్య, ఆరేపల్లి రాజమౌళి, ఎం.ఎ. గౌసుద్దీన్, అంబాల లక్ష్మణ్ తదితరులు పాల్గంటున్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో.

**మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి.**



పరకాల మే 22 (వుదయం ప్రతినిధి): గత మూడు రోజులుగా పరకాల చైతన్య మోడల్ స్కూల్ లో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని గురువారం రోజున మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని ఆధునిక విద్యా విధానాలను పాటిస్తూ విద్యార్థులకు భోదించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం,నోటు బుక్స్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తుందని ఉపాధ్యాయులు ఈ విషయాలు ప్రచారం చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు విద్యాభోదనలో నూతన మెలకువల పై స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్, యం.ఆర్.పి లు బిక్షపతి, రామన్న, మోహన్, ఆజాం, బాబు, లత, కీరవాణి తదితరులు శిక్షణ ఇచ్చారు.

# పుష్కరాల నిర్వహణ పై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సమీక్ష

జయశంకర్ భూపాలపల్లి మే 22(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్ష 8 రోజుల పాటు వైభవంగా కొనసాగిన సరస్వతి పుష్కరాలు రానున్న నాలుగు రోజుల పాటు మరింత విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ పేర్కొన్నారు ఈఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఈఓ మహేష్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, గత 7 రోజుల కాలంలో జరిగిన పుష్కరాల నిర్వహణ పట్ల అభినందించారు. వచ్చే నాలుగు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో ముందస్తుగా అన్ని విభాగాలతో సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రత, వైద్యం, రవాణా, తాగునీటి, పారిశుధ్యం, వర్షాలు వల్ల విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. అవసరమైన చోట అదనపు అధికారులు, సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ పుష్కరాల్లో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మాదకద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు:

సిరిసిల్ల, మే22వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాదకద్రవ్యాలు (డ్రగ్స్) నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కలెక్టరేట్ లో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి. గీతే, ఇతర అధికారులతో కలిసి నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ చిగురు మామిడి మే22వుదయం (ప్రతినిధి): చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామగ్రామాన పార్టీని పునర్వ్యవస్థీకరించి, కొత్త ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లేలా మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకన్నా ఎక్కువగా తానే కష్టపడతానని స్పష్టం చేశారు. గ్రూప్ రాజకీయాలను పక్కనపెట్టి, సమష్టిగా విజయం సాధించే దిశగా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదని మంత్రి అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, రూ.2 లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షల వరకూ పెంపు, 60వేల ఉద్యోగాల భర్తీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను గడపగడపకు చేర్చాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, అర్హులందరికీ రెండో విడతలో గృహాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. సీసీ రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి మరింత గౌరవం చేకూర్చే విధంగా పని చేస్తున్నానని, అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. పార్టీని బలోపేతం చేయడంలో అందరూ భాగస్వామ్యులవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, నమిలా శ్రీనివాస్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, జిల్లాస్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ సెల్ల ప్రతినిధులు, గ్రామశాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంత్రి సీతక్కచె సన్మానం.

**తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్.**

ఖానాపురం మే 22 వుదయం ప్రతినిధి. 2024– 2025 సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ లోని అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అకాడమిక్ సక్సెస్ మీట్"లో భాగంగా బుధవారం హైదరాబాదులోని బంజారాహిల్స్ కొమరం భీమ్ ఆదివాసి భవన్లో గిరిజన గురుకులలోని, ఆశ్రమ పాఠశాలలోని 100% ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రామీణ మరియు పంచాయతీ రాజ్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) విద్యార్థులకు మెడల్స్ ప్రశంసాపత్రలతో ఘనంగా సన్మానించినట్లు సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. సైనిక్ స్కూల్ మాట్లాడుతూ 100% ఫలితాలు సాధించి సైనిక్ స్కూల్ పేరు నిలబెట్టినందుకుగాను విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు మీద పడి మహిళ మృతి



జన్నారం, మే 22(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ సమీపంలో దండేపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శనిగారపు సునీత పై చెట్టు పడడంతో మృతి చెందిందని స్థానిక ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... మృతురాలు సునీత భర్త జగన్ తో బైక్ పై కడెం మండలం లోని లింగాపూర్ గ్రామంలో %ాప్త్రశ్రీవ% బందువుల పెళ్లికి వెళ్లి తిరిగి బుధవారం రోజున రాత్రి ఇంటికి వస్తుండగా మహమ్మదాబాద్ గ్రామ సమీపంలో చెట్టు విరిగి సునీత తలపై పడడంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం జరగగా భర్త జగన్ కాలుకు గాయాలయ్యాయి. కాగా వారిని బంధువులు చికిత్స నిమిత్తం ఆటో లో లక్షెట్టిపేట్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్లు సునీత ను పరీక్షించి చనిపోయినట్లు తెలిపారు. జగన్ ను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినారని సునీత తండ్రి చెవులమద్ది శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# రోడ్డు పైన మురుగు నీరు.. ఇది మున్సిపల్ తీరు

సిర్పూర్, మే22వుదయం (ప్రతినిధి): కాగజ్‌నగర్ మున్సిపాలిటీ లోని వార్డు నెం 22లో పరిస్థితి దారుణంగా మారింది. కురిసిన వర్షానికి నాళాలు నిండి ఉండటం వలన వర్షపు నీరు, నాళాలోని చెత్త మొత్తం రోడ్డు మీదనే చేరి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. నాళాలోని చెత్త అంతా రోడ్డుపైకి చేరి కనీసం నడవలేని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పారిశుధ్య పనులు చేయాలని కోరుతున్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు



పరకాల మే 22 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం గీసుగొండ మండల కేంద్రంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుగొండ,సంగెం మండలాల మరియు 15,16,17 డివిజన్ల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ,భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,పరకాల నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా గీసుగోండ మండలం కోనాయమాకుల గ్రామంలోని శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# చికిత్స పొందుతూ వివాహిత మృతి

లక్షెట్టిపేట, మే 22 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధిలోని మోదెలకు చెందిన ఎలగతి శ్రీలత (29) అనే వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్సై సురేష్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మృతురాలి కూతురు ఆద్యశ్రీకి చిన్నతనం నుండి అనారోగ్యంగా ఉంది. ఆమెకి ఆస్పత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కాలేదు. దీంతో మృతురాలు తన భర్తకు ఇల్లు మార్చాలని, వేరే కాపురం పెడదామని కోరేది. అది కుదరకపోవడంతో మనస్థాపం చెంది ఈనెల 19న ఇంట్లో గడ్డి తాగింది. కుటుంబ సభ్యులు గమనించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా నిన్న చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. మృతురాలి తండ్రి సందేల మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# బీసి రిజర్వేషన్ల ఆవశ్యకతపై కవితల పోటీ

జన్నారం,మే 22(వుదయం విలేకరి) బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కవితల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా బిసి నాయకులు కోడూరు చంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, విద్య ఉద్యోగాలు ప్రమోషన్లలో యాభై శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై విద్యావంతుల్లో అవగాహన రచన నైపుణ్యాన్ని పెంచటానికి కవితల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.కవితలు పంపేవారు తెల్ల కాగితంపై వ్రాసి, పాస్పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి పూర్తి వివరాలను పంపాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కవులు తమ కవిత్వాలను జూన్ రెండవ తేదీలోగా కోడూరి చంద్రయ్య, ఇంటి నెంబర్ 4-133/1, హనుమాన్ టెంపుల్ మేదరి వాడ,పొనకల్ - జన్నారం,జిల్లా మంచిర్యాల 504205, ఈ అడ్రస్ కు తమ కవిత్వాలను పంపాలని అన్నారు.ఇతర వివరాలకు 6281606258, 9949009388, 7989617555 ఈ సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# పెద్దమ్మతల్లి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత...



కోరుట్ల మే 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని యూసఫ్ నగర్ (ఈశ్వర్ నగర్) లో తేదీ 23 5 2025 నుండి 25 20 25 వరకు జరగనున్న పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవానికి విచ్చేయవలసిందిగా కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కు ఆహ్వాన పత్రికను అందజేసిన ముదిరాజ్ సంఘ సభ్యులు

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



కుత్బుల్లాపూర్, మే 22,(వుదయం ప్రతినిధి),మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించవలసిందిగా కోరుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ తుంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలి...

కోరుట్ల మే 22 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రజలకు వర్షాకాలం ఉన్నందున శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయవలసిందిగా రిపేరు చేసుకోవాల్సిందిగా లేదా కూల్చి వేసుకోవాలి కోరుతున్నాము ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూసుకున్నాను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు కోరుట్ల మున్సిపాలిటీలో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయవలసిందిగా రిపేరు చేసుకోవలసినదిగా లేదా కూల్చి వేసుకోవాలని నోటీసులు జారీ చేయడమైనది కావున ఇట్టి విషయం కోరుట్ల పట్టణ ప్రజలు గమనించాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు

# గురుకుల కళాశాలలు ఎత్తివేస్తే ఆందోళన చేస్తాం

సంగారెడ్డి, మే 22 (వుదయం ప్రతినిధి): రాయికోడ్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఎత్తివేస్తే ఉద్యమిస్తామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం అన్నారు. గురువారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ. సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. విద్యార్థులు లేరన్న సాకుతో కళాశాలలను ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. కొన్ని కళాశాలలో ముఖ్యమైన గ్రూపులను కూడా తీసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

# నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు...

### ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 22 (వుదయం ప్రతినిధి) పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గం లోని పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇందులో భాగంగా మెట్పల్లి మండలం సంస్థాన్ బండలింగాపూర్ లోని గండి హనుమాన్ దేవాలయంలో కోరుట్ల పట్టణంలోని పంచముఖ హనుమాన్ దేవాలయంలో కోరుట్ల మండలంలోని పైడిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సురేష్ రామానుజం స్వామి రాజేశ్వర్ మగ్గిపల్లి జనార్ధన్ ఆశి రెడ్డి రాజేశం కాశిరెడ్డి సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల మే 22 (వుదయం ప్రతినిధి) పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ లో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ హనుమాన్ దేవాలయం లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని కాలభైరవ స్వామి ఆలయాన్ని పైడిమడుగు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ దళితుడు రేకుల షెడ్డు కులగొట్టించిన మాజీ సర్పంచ్ భర్త మాద శ్రీనివాస్





మహబూబాబాద్ జిల్లా దోర్నకల్(వుదయం ప్రతినిధి) దోర్నకల్ పట్టణంలోని సర్వేనెంబర్ 142లో 30 గుంటలు భూమిని సంతోష్ దగ్గర నుండి కొప్పుల రంజాన్ గత ఐదు సంవత్సరాల క్రితం కొనుగోలు చేశాడు గత ఐదు సంవత్సరాల క్రితం భూమి ఎమ్మార్వో ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని మున్సిపాలిటీకి నాలా కన్వర్షన్ చేసుకుని రేకుల షెడ్డు ఏర్పాటు చేసి కరెంటు మీటర్ తీసుకొని పెట్టుకున్నారు ఆ రేకుల షెడ్డుకు పక్కనే ఉన్న, సాంబమూర్తి, సారంగపాణి, రాజేందర్, ముగ్గురు వ్యక్తులు కలిసి ఎవరు లేని రాత్రి సమయంలో కూలగొట్టారు ముగ్గురు వ్యక్తులపై కొప్పుల రంజాన్, దోర్నకల్ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు పట్టించుకోలేదు దోర్నకల్ పట్టణ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి కండవ కప్పుకొని ఎస్సీ దళితుడు కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేయాలని ఎమ్మెల్యే, పేరు మంత్రి పేరు, చెప్పి సెటిల్మెంట్లు పోలీస్ స్టేషన్లో పైరవులు భూకబ్జాలకు పాలుపడుతున్నారు వీరిపై కాంగ్రెస్ అధిష్టానం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కొప్పుల రంజాన్ కోరారు..

# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ 18004253424 : కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ఈస్ట్ 22 మే(వుదయం ప్రతినిధి)జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెం.18004253424కి నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు.రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జన్నారంలో ఘనంగా హనుమాన్ జయంతి



జన్నారం, మే 22(వుదయం విలేకరి) హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు.గురువారం రోజున హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జన్నారం పట్టణంలోని స్థానిక మేదరివాడలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయ స్వామి విగ్రహానికి అర్చనలు,అభిషేకం నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులచే హోమం నిర్వహించారు.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు



దమ్మపేట, మే22(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో వీర హనుమాన్ జయంతి సందర్భంగా దమ్మపేట గ్రామంలో ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. భక్తులు గురువారం తెల్లవారు జాము నుంచే జి.సి.సి కార్యాలయం వద్ద గల శ్రీ మద్రి భక్తాంజనేయ స్వామి ఆలయంకు చేరుకుని, ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ స్థానాధిపతి చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి ఆంజనేయస్వామి కి తమలపువ్వులు, తమలపాకులు, సింధూరం తో విశేష అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. 'జై బోలో హనుమాన్ కి జై అంటూ', 'జై శ్రీరాం' అంటూ భక్తుల ఆధ్యాత్మిక నినాదాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తదనంతరం భక్తులకు ప్రసాదాలు పంచారు. యువత ఉత్సాహంతో వేడుకల్లో భాగంగా నిర్వహించే హనుమాన్ శోభాయాత్రని దమ్మపేట పురవీధుల్లో అంగరంగ వైభవంగా హనుమాన్ భక్తులు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయమందు ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు తదనంతరం భక్తులచే హనుమాన్ చాలీసా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు తదనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు జై హనుమాన్ జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ వైస్ సర్పంచ్ దారా యుగంధర్, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, దమ్మపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాదా లక్ష్మీనారాయణ, బవిరిశెట్టి రాము, జి.సి.సి ఉద్యోగులు మేనేజర్ పాపారావు, గోదాం ఇంచార్జ్ లక్ష్మణ్నాయక్, యార్లగడ్డ పోలారావు, దమ్మపేట ప్రెస్ క్లబ్ చైర్మన్ అక్కం సత్యనారాయణ, పిట్టల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తోట మల్లేశ్వరరావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి విశ్వేశ్వరరావు పసుమర్తి సత్తిపండు హమాలీ వర్కర్స్ యూనియన్ బోగెం సత్యం, రొయ్యల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు మాదా హరికృష్ణ, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బహదూర్, చారుగుండ్ల ప్రదీప్, దొడ్డా వినోద్, గొర్రెపాటి నాగు, చెన్నారావు తదితర భక్తులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో మెడికల్ క్యాంప్



మధిర మే 22 (వుదయం ప్రతినిధి) మధిర సిపిఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న 5 రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ సమక్షంలో ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ దెందుకూరు వైద్యులు డాక్టర్ పుష్పరాజ్ నాయక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్ లో ఉపాధ్యాయులకు బిపి, షుగర్ టెస్ట్ లు చేసి అవసరమైన వారికి తగిన మందులు అందజేసారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇంచార్జ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అదనపు వైద్యులు డాక్టర్ చెరుకూరి దివ్య శృతి,హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఏఎన్ఎం విజయకుమారి, విజయలక్ష్మి, ఆశా కార్యకర్త లక్ష్మి,సోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు నందిని







మధిర మే 22 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని సాయిబాబా మందిరంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి శ్రీమతి మల్లు నందిని, పసురా సంస్థల అధినేత పబ్బతి రవికుమార్, సూరం శెట్టి కిషోర్, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, కోన ధని కుమార్, కర్లపూడి వాసు, ధారా బాలరాజు, కర్నాటి రామారావు లు ప్రారంభించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయ అర్చకులు హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి సుభాష్ చంద్ర బోస్ లా కళ్యాణం అంగరంగ వైభవంగానిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కళ్యాణాన్ని తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు పసురా గ్రూప్ అధినేత పబ్బతి రవికుమార్ ను కలయిక వాకర్స్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు, దోకుపర్తి సత్యంబాబు, పల్లపోతు ప్రసాదరావు, చీదిరాల రవికిరణ్, కన్నె ధార చంద్రశేఖర్, నాగు బండి వంశీ, వేమిరెడ్డి శివారెడ్డి, వరంకకంటం మధు అభినందనలు తెలియజేశారు. మిత్రులు మొండి తోక సుధాకర్, చెరుపల్లి శ్రీధర్, రావిరాల శశి కుమార్, అరిగె శ్రీనివాసరావు, చెరుకూరి నాగార్జున, వలిశెట్టి శ్రీనివాసరావు లు సన్మానించారు.

# శుద్ధ జల కేంద్ర నిర్మాణానికి భూమి పూజ



బెల్లంపల్లి, మే22 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో సింగరేణి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించనున్న శుద్ధ జల కేంద్రం నిర్మాణానికి జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. గతంలో గ్రామంలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్థులు జిఎం కు చూపించారు. ఈ సందర్భంగా జిఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ...సింగరేణి ( కార్పొరేట్ సామాజిక బాధ్యత ) నిధులు 9 లక్షల తో గంటకు ఐదు వందల లీటర్ల సామర్థ్యం గల శుద్ధ జల కేంద్రం ( ప్లాంట్) ను నిర్మిస్తున్నామని అన్నారు. గ్రామస్థులు సింగరేణి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు సి అండ్ ఎం డి ఎన్ బలరాం , జిఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, డిజిఎం (సివిల్) ఎస్ కె మదీనా భాష, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త నిధి నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానం.

పరకాల మే 22 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో రక్త నిధి నూతన భవన నిర్మాణానికి గాను పాత పోస్ట్ మార్గం ప్రాంగణం, భూపాలపల్లి రోడ్, పరకాల పట్టణం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హన్మకొండ శాఖ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ (రక్తనిధి)" నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం భూపాలపల్లి రోడ్డులోని పాత పోస్ట్ మార్గం ప్రాంగణంలో ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా:పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. కడియం కావ్య హన్మకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు హాజరవుతున్నారు. కావున మీడియా మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరై మన రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలను ప్రచారం చేసి, మరింత శ్రేయోభివృద్ధికి తోడ్పడగలరని కోరుతున్నాము.చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ హనుమకొండ సొసైటీ వారు తెలిపారు.



# బిజినెస్



## ఎంఎస్ఎంఇలకు రుణ సవాళ్లు



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం (ఎంఎస్ఎంఇ) రుణ సవాళ్లను ఎదుర్కొంటుందని పిహెచ్‌డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్టీ (పిహెచ్‌డిసిసిఐ) సెక్రటరీ జనరల్, సిఇఒ రంజిత్ మెహతా పేర్కొన్నారు. ఎస్ఎంఇ మార్కెట్ సెంటిమెంట్ ఇండెక్స్ విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అందుబాటు రేట్లలో రుణాలు, టెక్నాలజీ, మార్కెట్ అవకాశాల పరంగా సమస్యలు చవి చూస్తున్నాయన్నారు. ఈ అంశాలను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే మరో విడత వడ్డీ రేట్లను తగ్గించొచ్చని తెలిపారు. సమీప కాలంలోనే రేట్ల కోత ఉండొచ్చన్నారు. జూన్ 4 నుంచి 6 మధ్య జరగనున్న ఆర్‌బిఐ ద్వైమాసిక పరపతి సమీక్షా జరగనుంది. ఇందులో మరోమారు వడ్డీ రేట్ల తగ్గుదలపై ఆశలు, అంచనాలు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయింది. సాధారణంగా అల్ప స్థాయిలో ద్రవ్యోల్బణం, తక్కువ వడ్డీ రేట్లు జిడిపి వృద్ధికి మద్దతును అందిస్తాయి. దీంతో ప్రజల వద్ద ఆదాయాలు పెరగడంతో కొనుగోళ్లకు మద్దతు లభించనుంది. ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్‌బిఐ వడ్డీ రేట్లలో మార్పులు చేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం చొప్పున మొత్తం అర శాతం తగ్గించింది. ఫలితంగా ఎట్టకేలకు రెపో రేటు 6 శాతానికి దిగివచ్చింది. దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినందున రిజర్వు బ్యాంక్ వడ్డీ రేట్లను భారీగా తగ్గించడానికి వీలుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఇటీవల పేర్కొంది. ఇదే పరిస్థితి కొనసాగితే వడ్డీ రేట్లను 125 బేసిస్ పాయింట్లు (1.25 శాతం) తగ్గించడానికి వీలుందని పేర్కొంది. జూన్–ఆగస్టు సమయంలో 75 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్ల తగ్గింపును అంచనా వేసింది. ద్వితీయార్థంలో మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గించడానికి వీలుందని పేర్కొంది.

## రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ..



ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్–కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడిపెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా–వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా–వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా–వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

## మార్కెట్‌లోకి కొత్త రూ.20 నోట్లు? అది ఒక్కటే అసలు మార్పు



భారతదేశ కరెన్సీలో చిన్న డినామినేషన్ అయిన రూ.20 నోట్లను ఆర్‌బీఐ కొత్తవి విడుదల చేయనుంది. 2016లో కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు చేసిన తర్వాత కరెన్సీ విషయంలో ప్రతి వార్త సోషల్ మీడియాలో హల్ చల్ అవుతుంది. ఈ నేపథ్యంలో కొత్త రూ.20 నోట్లకు సంబంధించి పలు వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. దీంతో ఈ వార్తలపై ఆర్‌బీఐ క్లారిటీ ఇచ్చింది. 20 రూపాయల నోటు అంటే ప్రజలు అధికంగా ఉపయోగించే చిన్న–విలువ నోట్లలో ఒకటి. అలాగే ఈ నోటులో భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకునే వెనుక వైపున ఎల్లోరా గుహలు వంటి మూలాంశాలతో ఉంటుంది. అయితే ఈ నోటు ఆకుపచ్చ, పసుపు కాంబినేషన్‌లో ఉంటుంది. మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కూడిన రూ.20 డినామినేషన్ నోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు చెబుతున్నారు. మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ఇప్పటికే చెలామణిలో ఉన్న రూ. 20 నోట్ల డిజైన్ ఒకేలా ఉంటుందని, ప్రజలకు సులభంగా గుర్తించేలా ఉంటాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. కేవలం గవర్నర్ సంతకం మార్పుతోనే ఈ నోట్లు విడుదలకానున్నాయి. ఈ మేరకు ఆర్‌బీ మే 17న ఓ ప్రకటన విడుదల చేసింది. కొత్త నోట్ల జారీ నేపథ్యంలో గతంలో రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన అన్ని రూ.20 డినామినేషన్ నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయని కూడా స్పష్టం చేసింది. ఆర్‌బీఐ గవర్నర్ మారినప్పుడల్లా ఈ జారీ ప్రామాణిక ప్రోటోకాల్‌ను అనుసరిస్తుంది. అప్‌డేటెడ్ నోట్లు ప్రస్తుత గవర్నర్ సంతకంతో ఉంటాయి. సంజయ్ మల్హోత్రా డిసెంబర్ 2024లో భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఇండియా పోస్ట్ అరుదైన ఘనత..

## మారుమూల పల్లెలకు డ్రోన్ ద్వారా పోస్టల్ పార్శిళ్లు..!



స్కై ఎయిర్ అత్యాధునిక డ్రోన్‌లను ఉపయోగించి, గతంలో డెలివరీ చేయడానికి గంటల తరబడి పట్టే లేఖలు, పార్శిల్‌లు కేవలం నిమిషాల్లోనే వాటి గమ్యస్థానానికి చేరుకోనున్నాయి. అత్యాధునిక డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, సవాలుతో కూడిన భూభాగాల్లో సమర్థవంతమైన, సకాలంలో పోస్టల్ సేవల వైపు ఒక ముఖ్య అడుగును సూచిస్తుంది. టెలికమ్యూనికేషన్ వ్యవస్థ ఇప్పుడు మరింత హైటెక్‌గా మారింది. స్కై ఎయిర్ మొబిలిటీ నిర్వహించిన డ్రోన్ ట్రయల్స్ విజయవంతమైంది. మారుమూల ప్రాంతాలలో మెయిల్ డెలివరీ విప్లవాత్మకంగా మారనుంది. మాథెరన్‌లోని పోస్టాఫీసుకు వచ్చే పార్శిళ్లను ఇప్పుడు ఆకాశ మార్గాన డెలివరీ చేస్తారు. స్కై ఎయిర్ అత్యాధునిక డ్రోన్‌లను ఉపయోగించి, గతంలో డెలివరీ చేయడానికి గంటల తరబడి పట్టే లేఖలు, పార్శిల్‌లు కేవలం నిమిషాల్లోనే వాటి గమ్యస్థానానికి చేరుకోనున్నాయి. అత్యాధునిక డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, సవాలుతో కూడిన భూభాగాల్లో సమర్థవంతమైన, సకాలంలో పోస్టల్ సేవల వైపు ఒక ముఖ్య అడుగును సూచిస్తుంది. మారుమూల పర్వత ప్రాంతంలో ఉన్న మాథెరన్‌కు వేగవంతమైన సేవలను అందించడానికి పోస్టాఫీసు ఈ నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 20 కిలోల పార్శిళ్లను తీసుకెళ్లే వ్యవస్థ కలిగిన డ్రోన్ సేవను మాథెరాన్‌లో పరీక్షించారు. తొలి ప్రయత్నంలో 9.8 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని డ్రోన్ ద్వారా మతేరాన్ నుండి కర్జాత్‌కు రవాణా చేశారు. పోస్టాఫీసు డ్రోన్ సేవ పరీక్ష విజయవంతమైంది. భవిష్యత్తులో, డ్రోన్ ద్వారా పోస్టల్ పార్శిళ్లు మతేరాన్‌కు చేరుకోవడం ప్రారంభిస్తాయని పోస్టల్ అధికారులు తెలిపారు. కొరియర్ సేవలతో పోటీ పడటానికి, వేగవంతమైన పోస్టల్ సేవలను అందించడానికి టెలికమ్యూనికేషన్ల విభాగం అనేక చోట్ల డ్రోన్‌లను ఉపయోగించడం ప్రారంభించింది. మాథెరాన్ చేరుకోవాలంటే, ముంబై నుండి ఆకాశ మార్గంలో కొన్ని నిమిషాల సమయం పడుతుంది. కానీ రోడ్డు మార్గంలో కొన్ని గంటల దూరంలో ఉంది. అందువల్ల, 800 మీటర్ల ఎత్తులో ఉన్న మాథెరన్‌లో డ్రోన్ సేవలను అందించాలని పోస్టాఫీసు అధికారులు భావించారు. ఇందులో భాగంగా, మాథెరన్‌లో డ్రోన్ ఎత్తుగా ఎగురుతూ ఎన్ని కిలోగ్రాముల బరువును మోయగలదో తెలుసుకోవడానికి టెలికమ్యూనికేషన్ శాఖ ఒక పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షను గురువారం(మే 22) నిర్వహించారు. ఈ పరీక్షలో, కర్జాత్ నుండి పోస్టాఫీసు భవనానికి ఒక డ్రోన్‌ను ఎగురవేశారు. ఆ డ్రోన్ కేవలం 15 నిమిషాల్లోనే మథెరన్ చేరుకుంది. కర్జాత్ నుండి మథెరాన్ వరకు అదే దూరం ప్రయాణించడానికి ఒకటిన్నర గంటలు పడుతుంది. అయితే, డ్రోన్ ద్వారా ఒక వస్తువును తీసుకురావడానికి కేవలం 15 నిమిషాలు మాత్రమే పట్టింది. టెహ్రాన్‌లోని పోస్టాఫీసు ముందు ఉన్న ఫన్ టైమ్ రెస్టారెంట్ ముందు ఒక డ్రోన్ ఎగిరింది. ఆ సమయంలో, దాదాపు 9 కిలోల 800 గ్రాముల బరువున్న ఒక పార్శిల్ మాథెరాన్ నుండి కర్జాత్ కు పంపారు. ఈ పార్శిళ్లన్నీ కేవలం 15 నిమిషాల్లో కర్జాత్ పోస్టాఫీసుకు చేరుకున్నాయి. అందువల్ల, డ్రోన్ పరీక్ష విజయవంతమైందని పోస్టాఫీస్ అధికారులు ప్రకటించారు. మాథెరన్‌లో ఈ పరీక్ష తర్వాత, టెలికాం కార్పొరేషన్ సంబరాలు చేసుకుంది. ఈ పరీక్ష తర్వాత, హైటెక్ ఫార్మాట్‌లో పోస్టల్ పార్శిల్‌లను స్వీకరించే సౌకర్యం మథెరన్‌లో అందుబాటులోకి వస్తుంది. అయితే, భవిష్యత్తులో డ్రోన్‌ల ద్వారా కర్జాత్ లేదా మరేదైనా నగరం నుండి మాథెరాన్‌కు పార్శిళ్లను తీసుకువస్తారా లేదా అనే దానిపై పోస్టాఫీస్ అధికారుల నుంచి ఇంకా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.

## దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభం



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాల మధ్య మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్, ఐటీసీ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను కిందికి లాగుతుండటంతో ప్రారంభంలోనే 400 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ క్రమంగా నష్టాల్లోకి జారుకుంటోంది. గురువారం ఉదయం 9 గంటల 26 నిముషాలకు సెన్సెక్స్ 678 పాయింట్ల నష్టంతో 80,918 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 207 పాయింట్ల నష్టంతో 24,605 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ఎంఅండ్ఎం, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, మారుతీ సుజుకీ, రిలయన్స్ ఇండిస్టీస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, ఎన్టీపీసీ మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులు వుంటారు!



న్యూఢిల్లీ: వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులు వుంటారని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వైవిధ్యతను పెంపొందించడం కోసమే వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేరుస్తున్నామని, ఈ వక్ఫ్ బోర్డులు లౌకిక విధులను నిర్వహిస్తాయని, అందువల్ల ముస్లిమేతరులతో సహా ఎవరి పనితీరు ప్రభావితం కాదని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను చేర్చడాన్ని అనుమతిస్తామని, అది కూడా ఇద్దరికే పరిమితం చేశామని స్పష్టం చేసింది. దీనివల్ల వక్ఫ్ అడ్మినిస్ట్రేషన్ ఇస్లామిక్ స్వభావం విషయంలో రాజీ పడకుండా సమతూకంతో కూడిన పారదర్శక పాలనకు హామీ కల్పించబడుతుందని కేంద్రం పేర్కొంది. ఈ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం కూడా విచారణ కొనసాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవారు, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రజల ఆస్తులను అక్రమంగా పక్కదారి పట్టించే ప్రయత్నాలను సర్కారు చూస్తూ ఊరుకోదన్నారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు వుంటే వచ్చే నష్టం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇందులో మతపరమైన అంశాల జోక్యమేమీ లేదన్నారు.

"దానధర్మాలు ప్రతి మతంలో భాగమని, క్రైస్తవులు, హిందువులు, సిక్కులకు కూడా ఈ దాన వ్యవస్థ వుంది. వక్ఫ్ అనేది ఇస్లాంలో దాతృత్వం తప్ప మరొకటి కాదు. వక్ఫ్ బోర్డు వక్ఫ్ ఆస్తులను నిర్వహించడం, అకౌంట్ ఖాతాలను ఆడిట్ చేయడం వంటి లౌకిక విధులను మాత్రమే నిర్వహిస్తుంది. నేను ముస్లిమేతరులైన ఇద్దరు సభ్యుల గురించే చెబుతున్నాను. వక్ఫ్ బోర్డులలో ఇద్దరు ముస్లిమేతరులు వుండటం వల్ల ఏమి మారుతుంది. వక్ఫ్ బోర్డుకు ఎలాంటి మతపరమైన కార్యకలాపాలకు సంబంధం లేదు.' అని మెహతా అన్నారు. "హిందూ ఎండోమెంట్ బోర్డులు మతపరమైన కార్యకలాపాలను మాత్రమే నిర్వహిస్తాయని, వక్ఫ్ బోర్డు లౌకిక కార్యకలాపాలను నిర్వహిస్తుంది." అని చెప్పారు. ఇస్లాంకి సంబంధించిన ఎలాంటి మతపరమైన అంశాల విషయంలో వక్ఫ్ చట్టం – 2025 జోక్యం చేసుకోదని, కేవలం ముతవాలీ (వక్ఫ్ ఆస్తుల మేనేజర్) గురించే మాట్లాడుతోందని తెలిపారు. ముతవాలీలను ఎవరు నియమిస్తారని సిజెఐ ప్రశ్నించగా, వక్ఫ్ బోర్డేనని చెప్పారు. అయన ముస్లిమేతరుడు అయి వుండవచ్చా? అనగా వుండొచ్చునని, ఆయనకు ఎలాంటి మత పరమైన కార్యకలాపాలు వుండవని అన్నారు.

## దేశ రక్షణకు గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ



అమెరికాను దాడుల నుండి కాపాడేందుకు 175 బిలియన్ల డాలర్ల వ్యయంతో గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకోసం ఒక డిజైన్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు.దేశానికి ఎదురయ్యే ముప్పులను నివారించేందుకు బృహత్తరమైన రక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే ఈ ప్రయత్నాలకు అమెరికా స్పేస్ ఫోర్స్ జనరల్ మైఖేల్ గిట్లెన్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఆయన లీడ్ ప్రోగ్రామ్ మేనేజర్‌గా వుంటారన్నారు. ఓవల్ ఆఫీసులో కూర్చుని ట్రంప్, దేశ రక్షణకు సంబంధించిన ఈ ప్రాజెక్టు వివరాలను పంచుకున్నారు. కెనడా కూడా ఇందులో భాగం కావాలనుకుంటోందని చెప్పారు. అమెరికాపైకి దూసుకువచ్చే క్షిపణులను కనుగొని, వాటి మార్గాన్ని గుర్తించి, విజయవంతంగా అడ్డుకునేందుకు ఉద్దేశించిన ఈ గోల్డెన్ డోమ్ ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది. క్షిపణులను గుర్తించి, ట్రాకింగ్ చేయడానికి వందలాది ఉపగ్రహాలను ఈ రక్షణ కవచం మోహరిస్తుంది. జనవరిలోనే ట్రంప్ దీనికోసం ఆదేశించారు. అమల్లోకి వచ్చేసరికి సంవత్సరాలు పడుతుందని భావిస్తున్నారు. వివాదాస్పదమైన ఈ కార్యక్రమం రాజకీయ పరిశీలనను ఎదుర్కొంటోంది, మరోవైపు నిధుల లభ్యతపై అనిశ్చితి నెలకొంది. నిధుల సేకరణ పట్ల డెమొక్రటిక్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఈ ప్రాజెక్టులో ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్ ఎక్స్ ప్రమేయంపై కూడా అసమ్మతి వ్యక్తమవుతోంది. ఇజ్రాయిల్‌కి గల ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థతో స్ఫూర్తి చెందిన ట్రంప్ మరింత విస్తృతితో ఈ గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ఆలోచన చేశారు.

## అమెరికాతో చర్చల వల్ల ఉపయోగం లేదు!



అమెరికాతో జరిగే అణు చర్చల వల్ల ఎలాంటి ఫలితం వస్తుందని భావించడం లేదని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని వ్యాఖ్యానించారు. ఇరాన్ చేపట్టిన యురేనియం శుద్ధి కార్యక్రమాలపై ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభనను పరిష్కరించే లక్ష్యంతో ఈ చర్చలు చేపట్టారు. కానీ ఎలాంటి ఫలితం వస్తుందని తాము భావించడం లేదని, ఏం జరుగుతుందో కూడా తెలియదని ఖమేనీ వ్యాఖ్యానించారు. యురేనియం శుద్ధిని చేపట్టేందుకు ఇరాన్‌కు గల హక్కును నిరాకరించడమనేది అతి పెద్ద తప్పు కాగలదని అన్నారు. ఏప్రిల్ 12వ తేదీ నుండి ఇరాన్, అమెరికా ఒమన్ మధ్యవర్తిత్వంలో నాలుగు దఫాలు చర్చలు జరిపాయి. ఈ నెల 11న చివరిసారిగా సమావేశం జరిగింది, కానీ మరోసారి చర్చలు జరపాలని భావిస్తున్నట్లు ఇరుపక్షాలు ధృవీకరించాయి. ఇరాన్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకోగలమని ఆశిస్తున్నట్లు ఈనెల 20న అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో సెనెట్ విచారణ సందర్భంగా వ్యాఖ్యానించారు. అణు శీర్షానికి 90శాతం వరకు శుద్ధి చేసిన యురేనియం కావాల్సి వుండగా, ఇరాన్ ప్రస్తుతం 60శాతం వరకు శుద్ధి చేస్తోంది. తమ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలకేనని ఇరాన్ స్పష్టం చేసింది. యురేనియం శుద్ధి చేయుడానికి తమకు గల హక్కుపై చర్చించేందుకు వీల్లేదని ఇరాన్ పదే పదే చెబుతూ వస్తోంది. ఒక శాతం శుద్ధి సామర్ధ్యాన్ని కూడా అనుమతించేది లేదని అమెరికా స్పష్టం చేస్తోంది. ఈ చర్చల్లో పాల్గొనే అమెరికా ప్రతినిధి బృందం ఇలాంటి చెత్త మాట్లాడకుండా సంయమనం పాటించాలని ఖమేని సూచించారు.



## 'ఆపరేషన్ సిందూర్'తో ఏం సాధించారు?

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ద్వారా ఏం సాధించారో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరామ్ రమేష్ ప్రశ్నించారు. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ఔ% '26/11 ఘటన తరువాత భారత్‌కు ప్రపంచ దేశాల మద్దతు లభించింది. నిందితులు మరణించారు. ఒకర్ని అరెస్టు చేశారు. పహల్గామ్ దాడి తరువాత, ప్రభుత్వం విదేశాలకు దౌత్య ప్రతినిధులను పంపి, ఉగ్రవాదులు పరారీలో ఉండగా ఓ పత్రాన్ని సిద్ధం చేస్తోంది' అని అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను నెల తరువాత కూడా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. 2008 ముంబై ఉగ్రవాద దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు చంపబడ్డారని, ఒకరిని అరెస్టు చేశారని, దీని కారణంగా భారతదేశానికి ప్రపంచ దేశాల మద్దతు లభించిందని ఆయన ఎత్తి చూపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే విదేశాలకు దౌత్య ప్రతినిధులను పంపి, ఓ పత్రాన్ని సిద్ధం చేస్తున్నారని, కానీ ఉగ్రవాదులను అరెస్టు చేసి విచారించడమే ముఖ్యమని అన్నారు.

## బిజెపి ఎంఎల్ఎ ముందే మహిళపై గ్యాంగ్ రేప్.. ముఖంపై మూత్రం పోసిన ఎంఎల్ఎ?

బెంగళూరు: బిజెపి ఎంఎల్ఎ అనుచరులు ఓ మహిళపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన అనంతరం తన ఆమె ముఖంపై సదరు ఎంఎల్ఎ మూత్రం పోశారని మహిళ ఆరోపణలు చేసింది. అనంతరం ఆమెకు పాయిజన్ ఇంజక్షన్ వేశారు. ఈ సంఘటన కర్నాటక రాష్ట్రం బెంగళూరులోని ఆర్ఎంసి యార్డ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాటక బిజెపి ఎంఎల్ఎ మునిరత్న ముందే ఆయన అనుచరులు వసంత్, చెన్నకేశవ బిజెపి మహిళ కారకర్తపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. అనంతరం ఆమె ముఖంపై బిజెపి ఎంఎల్ఎ మునిరత్న మూత్రం పోశాడని ఆరోపణలు చేసింది. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించారు. అనంతరం తనకు ఇంజక్షన్ వేశారని ఆమె తెలిపింది. జనవరిలో తాను ఆసుపత్రిలో చేరానని, నయం చేయలేని వైరస్ తన శరీరంలో ఉందని వైద్యులు నిర్ధారించారని, ఆ ఇంజక్షన్ తోనే అనారోగ్యం పాలయ్యానని సదరు మహిళ పేర్కొంది. ఆరోగ్యం క్షీణించడంతో తన జీవితాన్ని అంతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో తాను మాత్రలు మింగానని, కానీ తాను బ్రతికి బయటపడినప్పుడు, నిజం చెప్పాలని తనకు అనిపించిందని పేర్కొన్నారు. మే 19న ఆత్మహత్యాయత్నం నుండి బయటపడిన తర్వాత ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నానని వివరణ ఇచ్చింది. ఆర్ఎంసి యార్డ్ పోలీస్ స్టేషన్ లో (%=వీజ ్ఘతీస ౌాశీశ్రీఅఎవ క్ష్ఱశీఅ%) బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యే, ఆయన సహచరులు వసంత, చన్నకేశవ, కమల్ తో మరో గుర్తు తెలియని వ్యక్తి పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాను ముస్తాక్ 'హార్ట్‌లాంప్'కు బుకర్‌ప్రైజ్



ప్రముఖ న్యాయవాది, హక్కుల కార్యకర్త, రచయిత్రి బాను ముస్తాక్ రచించిన చిన్నకథల సంకలనం 'హార్ట్‌లాంప్' ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ గెలుచుకుంది. ఈ బహుమతి గెలుచుకున్న తొలి కన్నడ పుస్తకంగా నిలిచింది. టేట్ మోడరన్‌లో బహుమతిని మంగళవారం అందుకున్నారు. కుటుంబం, సమాజ ఉద్రిక్తతలను "చమత్కారమైన, స్పష్టమైన, వ్యావహారిక, హృదయాన్ని కదిలించే, ఉత్తేజపరిచే" రూపంలో రాసిన ముస్తాక్ శైలి న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. ఈ పుస్తకాన్ని ఆంగ్లంలోకి అనువదించిన రచయిత దీపా భస్తితో కలిసి ఈ బహుమతిని అందుకున్నారు. బాను ముస్తాక్ 1990 నుంచి 2023 మధ్య రాసిన 12 హృదయ విదారక కథలు ఆమె జన్మస్థలమైన కర్ణాటకలోని ముస్లిం మహిళల కష్టాలను చిత్రీకరిస్తాయి. మహిళల హక్కులను సమర్థించడం, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా ఆమె పోరాటానికి, ముఖ్యంగా ముస్లిం మహిళలు ఎదుర్కొంటున్న పోరాటానికి ప్రతీకగా ముస్తాక్ ఉన్నారు. బహుమతి ప్రదాన సభలో ఆమె మాట్లాడుతూ "ఏ కథ కూడా చిన్నది కాదనే నమ్మకం నుండి ఈ పుస్తకం పుట్టింది, మానవ అనుభవాల వస్త్రంలో ప్రతి దారం మొత్తం బరువును కలిగి ఉంటుంది" అని ముస్తాక్ అన్నారు. ''మనల్ని తరచుగా విభజించడానికి ప్రయత్నించే ప్రపంచంలో, సాహిత్యం మనం ఒకరి మనస్సులలో ఒకరు జీవించగలిగే చివరి పవిత్ర ప్రదేశాలలో ఒకటిగా మిగిలిపోయింది, కొన్ని పేజీలు మాత్రమే" అని పేర్కొన్నారు. తన అందమైన భాషకు ఇది ఎంత అందమైన విజయం అని దీపా భస్తీ పేర్కొన్నారు. బహుమతిగా 50 వేల పౌండ్లు రచయిత, అనువాదకులకు లభించింది. 1954లో జన్మించిన బాను కర్ణాటకలోని ముస్లింలు ఎక్కువగా నివసించే చిన్న పట్టణంలో చదువుకున్నారు. ఆమె పాఠశాలలో ఉన్నప్పుడే కన్నడలో సజనాత్మక రచనలు చేయడం ప్రారంభించారు. జర్నలిస్టుగా, న్యాయవాదిగా తన సేవలందించారు.

ఆమె రచనలలో కొన్ని కర్ణాటక సాహిత్య అకాడమీ అవార్డు, దాన చింతామణి అత్తిమబ్బే అవార్డుతో సహా ప్రతిష్టాత్మక స్థానిక, జాతీయ అవార్డులను గెలుచుకున్నాయి. 2024లో, ఆమె ఐదు చిన్న కథల సంకలనాల అనువాద ఆంగ్ల సంకలనం, హసీనా, ఇతర కథలు పెన్ అనువాద బహుమతిని గెలుచుకున్నాయి. ఆమె రచనలలో హెజ్జె మూడిద హాడి (1990), బెంకి మలే (1999), ఎడెయ హనాతే (2004), సఫీర (2006), హసీనా మట్టు ఇతర కథలు (2015), హెన్ను హద్దిన స్వయంవరం (2022) ఉన్నాయి.

## మావోయిస్టుల ఖేల్ ఖతమేనా?

భారత హెూంమంత్రి అమిత్ షా బుధవారం నాడు ఛత్తీస్‌గఢ్ రా ష్ట్రంలోని నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణంతో మావోయిస్టు ఉద్యమం ఈ దేశంలో తుడిచి పెట్టుకుపోయినట్టే అని ప్రకటించారు. నిజానికి మావోయిస్టులు అలాంటి పరిస్థితుల్లో ఉన్నారా? నంబాల కేశవరావు మృతి మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బే. మునుపెన్న డు ఇంత పెద్ద విఘాతం పార్టీకి తగలలేదు. ఇప్పటివరకు మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య జరిగిన అనేక ఘర్షణల్లో పలువురు ముఖ్య నక్సలైట్ నాయకులు మరణించినప్పటికీ కేంద్రపార్టీ కార్యదర్శి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం ఇది మొట్టమొదటిసారి కాబట్టి దీన్ని పెద్ద దెబ్బగా పరిగణించాల్సిందే. ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి మొదలైన నక్సలైట్ ఉద్యమం తెలంగాణకు వచ్చేసరికి ఉత్తర తెలంగాణ జిల్లాలు పట్టుకొమ్మలుగా మారాయి. ఈ ప్రాంతం నుంచే ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ , ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి విద్యాథికులు, మేధావులు అనేకమంది అజ్ఞాతం బాట పట్టిన విషయం తెలిసిందే. బుధవారం నాటి ఎన్‌కౌంటర్‌లో మరణించిన కేశవరావు ఉత్తరాంధ్రలో పుట్టి ఉత్తర తెలంగాణలో నక్సలిజం బాట పట్టారు. ఇప్పుడు కేంద్ర హెూంమంత్రి ఎక్స్‌లో ప్రకటించినట్టుగా మొత్తంగా నక్సలైట్ ఉద్యమం ఈ బుధవారం నాటి ఎన్‌కౌంటర్‌తో అంతరించినట్టేనా? ఇంకెవరు మిగిలి లేరా? హెూం మంత్రి అమిత్ షా మరో మాట కూడా అన్నారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌గా తాము పిలుచుకుంటున్న ఆపరేషన్ పూర్తయినట్టేనని అందుకు సంతోషంగా ఉందని ప్రకటించారు. ఆయన మాటలు ఎంత వరకు నిజం. పోయిన వాళ్ళు పోగా ఉత్తర తెలంగాణ నుంచి ఉద్యమంలోకి వెళ్లిన ఇంకెంతో మంది జీవించే ఉన్నారు. ఇప్పుడు వాళ్లంతా ఏమయ్యారు. బుధవారం నాటి చర్యతో వాళ్లంతా ఉద్యమాన్ని వదిలేసి బయటికి వచ్చినట్టేనా? అనే చర్చ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాగుతున్నది. పీపుల్స్ వార్‌గా పార్టీ ఉన్నప్పుడు పులి అంజయ్య అలియాస్ సాగర్ ఎన్‌కౌంటర్ జరిగిన దశలో ఎన్‌కౌంటర్ల పరంపర జరిగి అనేక మంది రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు మృతి చెందారు. వారిలో దగ్గు రాయలింగు, సాయని ప్రభాకర్, గోపగాని అయిలయ్య,తదితరులు రాష్ట్ర కమిటీ స్థాయిలో పని చేసారు. అప్పుడు ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ పేరిట రాష్ట్ర కమిటీ స్థాయి కలిగి ఉండేది. అయితే అప్పుడు నాయకత్వంలో కొనసాగిన అనేకమంది విప్లవ కారులు ఉద్యమంలో కొనసాగుతుండడం వల్ల ఎన్‌కౌంటర్‌ల ప్రభావం ఉద్యమంపై కనిపించలేదు. అలాగే 1990ల నాటి ఉద్యమ అనుకూల పరిస్థితుల ప్రభావం కూడా కొత్త రక్తం పార్టీలో వచ్చి చేరేందుకు ఉపకరించిందనే వాదన ఉండేది.

## పాకిస్తాన్ లో సింధు జల పోరాటం

పాకిస్తాన్ సైన్యం సింధు కాలువల ప్రాంతాన్ని యుద్ధ భూమిగా మార్చింది. పాకిస్తాన్ సైన్యం ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన సింధు కాలువల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఒక దశలో నిరసనలు దౌర్జన్య పూరితంగా మారాయి. ఆగ్రహోదగ్రులైన ప్రజలు ఒక ఆయిల్ టాంకర్ కు, ఓమంత్రి ఇంటికి నిప్పుపెట్టారు. నిరసన కారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితంగా ఇద్దరు చనిపోయారు. 15 మంది గాయపడ్డారు. ఉత్తర సింధ్ వర్చువల్ యుద్ధ భూమిగా మారిపోయింది. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు బిలావల్ భుట్టో , ఆయన పార్టీని సింధీ ప్రజలు దుమ్మెత్తి పోశారు. తమ కష్టాలకు పంజాబ్ ఆధిపత్యమే కారణమని నిందించారు. చాలా కాలంగా సింధు నది వ్యవస్థపై విరసన వ్యక్తమవుతోంది. సైన్యం మద్దతుతో చేపట్టిన కాలువ ప్రాజెక్టును సింధు ప్రావిన్స్ లోని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆందోళన సాగిస్తున్నారు. ఆ ఆందోళన కొత్త ఊపు అందుకుంది. గత నెలలో ఈ ప్రాజెక్టును నిలిపివేసిన ప్రభుత్వం మళ్లీ మొదలు పెట్టడంతో నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో హింసాకాండ కా దారితీసింది. , పోలీసులు ఇద్దరిని కాల్చిచంపారు. నిరసన కారులు పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి చెందిన మంత్రి ఇంటిపై దాడి చేశారు.పాకిస్తాన్ లోని నాలుగు ప్రావిన్స్ లలో సింధ్, పంజాబ్ కీలకమైనవి. అధికార, సైనిక సంస్థల శక్తి కేంద్రాలు. పంజాబ్ ఆధిపత్యం పెచ్చుపెరుగుతోందని సింధ్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. సింధ్ కు చెందిన పీపీపీ షాబాజ్ షరీఫ్ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. సింధ్ ప్రావిన్స్ లోనూ అధికారంలో ఉంది.సింధీ జాతీయవాద పార్టీ జీ సింధ్ ముత్తహిదా మహాజ్ (జెఎస్ఎంఎం) సింధ్ కాలువ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తోంది.

## భారత హైకమిషన్ ఉద్యోగిని బహిష్కరించిన పాకిస్తాన్ ప్రభుత్వం

భారత్ హైకమిషన్ సిబ్బందిని బహిష్కరించినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం గురువారం ప్రకటించింది. గూఢచర్యంలో పాల్గొన్నారనే ఆరోపణలపై పాకిస్తాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఒక అధికారిని భారత ప్రభుత్వం బుధవారం బహిష్కరించింది. వారంలో ఇది రెండవ ఘటనగా సంబంధిత వర్గాలు తెలిపాయి. భారతదేశ చర్య తర్వాత, పాకిస్తాన్ ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌లో నియమించిన ఒక భారతీయ సిబ్బందిని బహిష్కరించింది. ఇస్లామాబాద్‌లోని భారతహైకమిషన్ సిబ్బందిని వారి ప్రత్యేక హెూదాకు విరుద్ధంగా కార్యకలాపాలలో పాల్గొన్నందుకు 'పర్సనా నాన్‌గ్రెటా' గా ప్రకటించింది. సంబంధిత అధికారిని 24 గంటల్లోపు పాకిస్తాన్ విడిచి వెళ్లాలని ఆదేశించబడింది అని విదేశాంగ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయాన్ని తెలిపేందుకు భారత చార్జి డి అఫైర్స్‌ను విదేశాంగ మంత్రిత్వ శాఖకు పిలిపించారు.

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు పోలీసుల కీలక ప్రకటన



హర్యానా : పాకిస్థాన్ కు గూఢచార్యం చేస్తుందనే ఆరోపణ నేపథ్యంలో... ఇటీవలే అరెస్టయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే హర్యానా పోలీసులు ఓ కీలక ప్రకటన చేశారు.

పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి సంప్రదింపులు జరిపారనే విషయం స్పష్టమైందని అన్నారు. కానీ ఉగ్రవాద కార్యకలాపాలు.. ఆ గ్రూపులతో సంబంధాలు ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. అదేవిధంగా ఆమెకు భద్రతా దళాల గురించి ఎలాంటి అవగాహన లేదని చెప్పారు. ఈ సందర్భంగా హిస్సార్ ఎస్పీ మాట్లాడుతూ... పాక్ నిఘా వర్గాలకు చెందిన వ్యక్తిని జ్యోతి వివాహం చేసుకోవాలని లేదా మతం మార్చాలని అనుకున్నట్లుగా ఆమె వద్ద ఎలాంటి డాక్యుమెంట్లు లభించలేదని తెలిపారు. జ్యోతికి చెందిన మూడు మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, వీసా ఏజెంట్ హర్కిరత్ సింగ్‌కు చెందిన రెండు మొబైల్ ఫోన్లలో డేటా రిట్రైవ్ చేసేందుకు లాబ్‌కు పంపామని ఎస్పీ వివరించారు.

## పాకిస్థాన్‌లో స్కూల్ బస్సుపై ఆత్మాహుతి దాడి..

పాకిస్థాన్ లోని కల్లోలిత బెలూచిస్థాన్ కుజ్‌దార్ ప్రావిన్స్‌లో బుధవారం ఓ స్కూల్ బస్సుపై ఆత్మాహుతి దాడి జరిగింది. ముగ్గురు పిల్లలతో సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 38 మంది గాయపడ్డారు. ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సులో పిల్లలను తీసుకెళ్తున్న సమయంలో ఈ దాడి జరిగిందని స్థానిక అధికారి యాసిర్ ఇక్బార్ దస్తి వెల్లడించారు. ఈ దాడిలో ఓ కారును ఆత్మాహుతి కోసం వాడినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు ఏ గ్రూపు ఈ దాడికి బాధ్యత వహించలేదు. బలూచిస్థాన్ వేర్పాటు వాదులు దీని వెనుక ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ అధికారి ఆ ప్రదేశానికి వెళ్లారు. దర్యాప్తు కోసం అక్కడ ఆధారాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను, క్షతగాత్రులను కంబైన్డ్ మిలిటరీ ఆస్పత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడిన వారిని క్వెట్టా, కరాచీ లోని ఆస్పత్రికి చేర్చారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకులైన పసివాళ్లు వారి ఉపాధ్యాయులు బలికావడంపై తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. భారత్ మద్దతు కలిగిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దోషులను పట్టుకుని చట్టానికి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. అధ్యక్షుడు అసిఫ్ అలి జర్దారీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. విదేశాంగ మంత్రి మొహిసిన్ నక్వీ పిల్లలపై దాడి చేసిన వారు మానవ మృగాలని తీవ్రంగా విమర్శించారు. ప్రావిన్సియల్ చీఫ్ మినిస్టర్ సర్ఫరాజ్ బుగ్టి ప్రావిన్స్ లోని ప్రతి ఉగ్రవాదిని పట్టుకుని పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఖైబర్ ఫక్తుంఖ్వా చీఫ్ మినిస్టర్ అలి అమిన్ గండపూర్ ఈ దాడిని ఖండించారు.

# చక్కని ఆరోగ్యం

## పచ్చిమిర్చి పక్కకు పెట్టేస్తున్నారా..



పచ్చిమిర్చి ఆహారానికి రుచిని జోడించడమే కాదు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. పచ్చి మిర్చిలో అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు అనేక వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. పచ్చి మిరపకాయలు ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్నాయి. పచ్చి మిరపకాయలలో విటమిన్ సి, విటమిన్ ఎ, బీటా కెరోటిన్, ఐరన్ , పొటాషియం వంటి మూలకాలు పుష్కలంగా లభిస్తాయి. దీనితో పాటు ఇందులో "క్యాప్సైసిన్" అనే ప్రత్యేక మూలకం ఉంటుంది. దీని కారణంగానే పచ్చి మిరపకాయ కారంగా ఉంటుంది. ఈ క్యాప్సైసిన్ మన శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి మిరపకాయల్లో ఉండే క్యాప్సైసిన్ గుండె ఆరోగ్యానికి మంచిదని అనేక పరిశోధనలు సూచిస్తున్నాయి.

ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మంచి కొలెస్ట్రాల్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్త ధమనులలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనివల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. అంతేకాదు పచ్చి మిరపకాయలలో యాంటీ-ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. క్యాన్సర్‌తో పోరాడడంలో సహాయపడుతుంది. పచ్చిమిర్చి గుండె సంబంధిత సమస్యలతో పోరాడటమే కాదు క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడటంలో కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడానికి పనిచేస్తాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి కణాలను దెబ్బతీయడం ద్వారా క్యాన్సర్‌కు కారణమయ్యే హానికరమైన కారకాలు. పచ్చి మిరపకాయలలో లభించే క్యాప్సైసిన్ కొన్ని రకాల క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తుంది. ముఖ్యంగా ప్రోస్టేట్, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల నివారణలో పచ్చి మిర్చి ప్రయోజనాలు అధికం.

## మునగ ఆకులతో ఇంత మ్యాజిక్ ఉందా..?



బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. గాయలను త్వరగా మానేలా చేయడంలో మునగాకు ముందు వరుసలో ఉంటుంది. మునగాకులో ఐరన్ అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగ ఆకును చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు. మునగకాయ ప్రయోజనాలు దాదాపు అందరికీ తెలిసిందే..కానీ, మునగ ఆకుల వల్ల కలిగే లాభాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మునగ ఆకుల ప్రయోజనం తెలిస్తే మాత్రం అందరూ వాటి వినియోగాన్ని మొదలుపెట్టడం ఖాయమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగ ఆకు ప్రయోజనాలు, ఆరోగ్య లాభాలేంటో తెలిస్తే చిన్న రెమ్మ కూడా వదిలకుండా దాచుకుంటారు..ఎందుకంటే.. మునగ ఆకులో విటమిన్లతోపాటుగా లవణాలు, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. పోషకలేమితో బాధపడేవారికి మునగ ఔషధం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మునగాకులో ఉండే 46 రకాల సహజ యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను, కాలేయ సంబంధ వ్యాధులు, అల్జీమర్స్‌ను అదుపు చేస్తాయి. కీళ్లనొప్పులు తగ్గించడంలోనూ మునగాకు ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి మునగాకుపొడి మంచిది. గాయలను త్వరగా మానేలా చేయడంలో మునగాకు ముందు వరుసలో ఉంటుంది. మునగాకులో ఐరన్ అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఆహారంలో మునగ ఆకును చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

మునగాకు జీర్ణక్రియకు సాయపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడలోనూ ఉపయోగపడుతుంది. మునగ కాయ, ఆకు మాత్రమే కాదు.. ఎండిన మునగ గింజల పొడి శరీరంలోని మలినాలను తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ గింజల నుంచి తీసిన నూనెను కొన్ని రకాల వ్యాధులను అదుపు చేసేందుకు వాడుతారు.

## రోజూ వాకింగ్ చేస్తున్నారా..?

నడక ఒత్తిడిని తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా రోజూ 45-60 నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు నడవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వారానికి కనీసం 300 నిమిషాలు అంటే 5 గంటలు చురుకుగా ఉండటం ద్వారా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటు తగినంత శారీరక శ్రమ కూడా తప్పనిసరి అని వైద్యులు తరచూ చెబుతుంటారు. అందుకే ప్రస్తుతం చాలా మంది వాకింగ్‌ను ఎంచుకుంటున్నారు. వ్యాయామం చేయలేకపోయినా, పరిగెత్త లేకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. వాకింగ్ చేయడం చాలా ఈజీ.. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. అయితే, మీరు రోజుకు ఎంత సేపు నడుస్తున్నారో ఎప్పుడైనా గమనించారా..? ఎంత సమయం వాకింగ్ చేయటం ఆరోగ్యానికి




మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. రోజూ వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. దీర్ఘకాలంలో ఎంతో మేలు జరుగుతుంది. బరువు తగ్గేందుకు కూడా వాకింగ్ బెస్ట్ ఆప్షన్. డయాబెటిస్, బీపీ తగ్గించడంలో కూడా వాకింగ్ ప్రభావవంతంగా పనిచేస్తుంది. రోజూ నడక వల్ల గుండె ఆరోగ్యం మెరగవుతుంది. నడక రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, రోజువారీ వాకింగ్ వ్యక్తిగత ఆరోగ్యం, ఫిట్‌నెస్ స్థాయి, జీవనశైలి కారకాల ఆధారంగా మారుతుంది.

సాధారణ ఆరోగ్య ప్రయోజనాల కోసం, వారంలో.. చాలా రోజులు కనీసం 30 నిమిషాల పాటు బ్రిస్క్ వాక్ లక్ష్యంగా పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. నడకను మన దినచర్యలో భాగం చేసుకోవటం వల్ల మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. నడకతో పాటుగా చిన్నపాటి వ్యాయామాలతో శరీరాన్ని సాగదీయడం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. వాకింగ్‌తో కేలరీలను బర్న్ చేయడంలో, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. మీ కండరాలను బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నడవడం, లిఫ్ట్‌కు బదులుగా మెట్లు ఎక్కడం లేదా భోజన విరామ సమయంలో నడకకు వెళ్లడం మీ దినచర్యలో భాగం చేసుకోవటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. నడక ఒత్తిడిని తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా రోజూ 45-60 నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు నడవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వారానికి కనీసం 300 నిమిషాలు అంటే 5 గంటలు చురుకుగా ఉండటం ద్వారా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## యవ్వనంగా కనిపించాలనుకుంటున్నారా..?

చాలా మంది కూల్ వాటర్ ఎక్కువగా తాగుతుంటారు.. కానీ, ఇది సరైనది కాదు.. చాలా చల్లని లేదా వేడి నీరు చర్మానికి మంచి కంటే చెడే ఎక్కువ చేస్తుందిని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం గోరువెచ్చని లేదంటే గది ఉష్ణోగ్రత నీటిని తీసుకోవడం వల్ల పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. తిన్న వెంటనే నీళ్లు తాగకూడదని చెబుతున్నారు.. దీనివల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. నీళ్లు శరీరానికి ఎంతో అవసరం. ముఖ్యంగా ఎండాకాలంలో మరీ ఎక్కువ నీళ్లు తాగుతాం.. అయితే ఈ నీటిని సరైన విధానంలో తాగితే యవ్వనంగా కూడా ఉంటామని మీకు తెలుసా..?ఆశ్చర్యంగా ఉంది కదూ..కానీ, ఇదే నిజం అంటున్నారు నిపుణులు. నీళ్లు తాగడమే కాదు.. దానిని సరైన పద్ధతి ప్రకారం తీసుకుంటే మీరు 40 ఏళ్ల వయసులోనూ 20 ఏళ్ల చిన్నవారిలా కనబడతారని అంటున్నారు. ఉదయం నిద్ర లేవగానే ఒక పెద్ద గ్లాసులో గోరువెచ్చని నీటిని



తాగడం అలవాటు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆరోగ్యానికి, శరీరానికి చాలా మంచిదని చెబుతున్నారు. రాత్రంతా శరీరం డిటాక్స్ మోడ్‌లో ఉంటుంది. ఒంట్లో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపడానికి నీళ్లు చాలా అవసరం. నెమ్మదిగా నీరు తాగడం వల్ల మెరిసే చర్మం మీ సొంతమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీటిని రోజుకు ఒక్కసారైనా తాగాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, రాగి సహజ యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని చెబుతున్నారు. ఇది శరీరంలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలను పెంచుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరం, కడుపులో మంటను తగ్గిస్తుంది. చర్మానికి సహజమైన మెరుపుని ఇస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. నీటిలో పుదీనా, నిమ్మకాయ, దోసకాయ లేదా కొన్ని బెర్రీ ముక్కలను కలిపి 'డిటాక్స్ వాటర్' తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఈ నీటిలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు మీ ముఖం కాంతిని తిరిగి తీసుకురావడానికి దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. నీటిని ఒకేసారి ఎక్కువ మొత్తంలో కాకుండా రోజంతా కొద్దికొద్దిగా తీసుకుంటూ ఉండాలని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ బాగుంటుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందని అంటున్నారు. చాలా మంది కూల్ వాటర్ ఎక్కువగా తాగుతుంటారు.. కానీ, ఇది సరైనది కాదు.. చాలా చల్లని లేదా వేడి నీరు చర్మానికి మంచి కంటే చెడే ఎక్కువ చేస్తుంది. గోరువెచ్చని లేదా గది ఉష్ణోగ్రత నీరు పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. తిన్న వెంటనే నీళ్లు తాగకూడదని చెబుతున్నారు.. దీనివల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇక కడుపు ఉబ్బరం వల్ల చర్మం మెరుపు కూడా తగ్గుతుంది.

## మజ్జిగ తాగితే మంచిదే కానీ..

### వీళ్లకు మాత్రం విషమే..!

వేసవి ఎండల నుంచి శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పానీయం మజ్జిగ. మజ్జిగ ఒక పోషకమైన పానీయం మాత్రమే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంది.. ఇది మంచి జీర్ణక్రియను నిర్వహించేటప్పుడు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి సహాయపడుతుంది. వేసవి తాపం నుంచి శరీరానికి చల్లదనం ఇస్తుంది. కానీ, పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్న మజ్జిగ కొందరికి మాత్రం అనారోగ్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి వారు మజ్జిగ తాగడం వల్ల ప్రయోజనం ఉండదు. లాక్టోస్ అసహనం ఉన్నవారు మజ్జిగ తాగకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. లాక్టోస్ అసహనం అనేది పాలలో ఉన్న లాక్టోస్‌ను శరీరం జీర్ణించుకోలేకుండా చేస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారికి వారి శరీరంలో లాక్టోస్‌ను జీర్ణం చేయడానికి అవసరమైన ఎంజైమ్ లాక్టేజ్ ఉండదు.



అలాంటి వారు మజ్జిగ తాగితే కడుపునొప్పి, కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, కొందరిలో పాలు, పాల ఉత్పత్తులు తీసుకోవటం వల్ల ఇబ్బందులు పడుతుంటారు. పాలు లేదా పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారికి మజ్జిగ తాగడం వల్ల కూడా అలెర్జీ ప్రతిచర్య ఉండవచ్చు. అలాంటి వారికి మజ్జిగ సరిపడదు. వీరు మజ్జిగ తాగడం వల్ల చర్మంపై దద్దుర్లు, దురదలు, శ్వాస ఆడకపోవడం, శరీరంలో వాపు వంటి సమస్యలు వస్తుంటాయని అంటున్నారు. అలాగే, ఆయుర్వేదం ప్రకారం మజ్జిగ జలుబు ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది ఛాతీలో కఫం పేరుకుపోయే సమస్యను పెంచుతుంది. జలుబు లేదా దగ్గుతో ఇబ్బంది పడుతున్నవారు మజ్జిగ తీసుకోవడం వల్ల లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు కూడా మజ్జిగను ఎక్కువగా తీసుకోవటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు కూడా మజ్జిగ తీసుకోవటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.

మజ్జిగలో ఉండే పొటాషియం, సోడియం పరిమాణం అధికంగా ఉంటుంది. మజ్జిగ తీసుకోవడం తీవ్రమైన మూత్రపిండాల సమస్యలతో బాధపడేవారికి హానికరం. అలాంటి వారు వైద్యులను సంప్రదించిన తర్వాతే మజ్జిగ తీసుకోవాలి. కొందరిలో బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉంటుంది. అలాంటివారు కూడా మజ్జిగ ఎక్కువ తాగడం మంచిది కాదు. లేదంటే, మజ్జిగ తాగిన తర్వాత అజీర్తి, కడుపు తిమ్మిరి లేదా అసౌకర్యాన్ని అనుభవించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. మీకు దీర్ఘకాలిక అనారోగ్యం లేదా అలెర్జీ ఉంటే, మజ్జిగ తాగే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం అంటున్నారు నిపుణులు.

## పింక్ సాల్ట్ వాడుతున్నారా?

ఈ రకమైన ఉప్పులోని ఖనిజాలు శరీరం నుండి విషాన్ని బయటకు పంపి ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. హిమాలయన్ పింక్ సాల్ట్ అని పిలిచే ఈ ఉప్పులోని మెగ్నీషియం కంటెంట్ కండరాలు, నరాలను సడలించడానికి సహాయపడుతుంది. ఇది నిద్ర నాణ్యతను పెంచుతుంది. సాధారణంగా మనందరం వాడే ఉప్పు వైట్ కలర్‌లో ఉంటుంది. దాదాపు అందరి ఇళ్లల్లోనూ ఈ తెల్ల ఉప్పునే ఎక్కువగా వాడుతుంటారు. కానీ, పింక్ సాల్ట్ గురించి మీకు తెలుసా.

.? అదే హిమాలయన్ పింక్ సాల్ట్ అని కూడా అంటారు. ఇది సహజంగా గులాబీ రంగులో ఉంటుంది. ఇది సాధారణ సాల్ట్ తో పోలిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పింక్ సాల్ట్ ఉప్పులో ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయని పలు పరిశోధనలు చెబుతున్నాయి. టేబుల్ ఉప్పు కంటే ఎక్కువ కాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం ఈ పింక్ సాల్ట్‌లో ఉన్నాయని చెబుతున్నారు.. ఈ రాతి ఉప్పు జీర్ణ ఎంజైమ్లను సక్రియం చేయడానికి సహాయపడుతుంది. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. పింక్ ఉప్పు జీర్ణక్రియ కోసం ద్రవ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, అవసరమైన పోషకాలను బాగా గ్రహించడానికి, కొవ్వు నిల్వను నివారించడానికి సహాయపడుతుంది. వెచ్చని నీటితో కలిపినప్పుడు, పింక్ ఉప్పు ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నిర్వహిస్తుంది, ఇది నిర్జలీకరణం, అలసటను నివారిస్తుంది, ఇది తరచుగా బరువు పెరగడంతో సంబంధం కలిగి ఉంటుంది. పింక్ సాల్ట్‌లో పొటాషియం, కాల్షియం,మెగ్నీషియంతో సహా 84 ఖనిజాలు ఉంటాయి. ఈ రకమైన ఉప్పులోని ఖనిజాలు శరీరం నుండి విషాన్ని బయటకు పంపి ప్రేగులను శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. హిమాలయన్ పింక్ సాల్ట్ అని పిలిచే ఈ ఉప్పులోని మెగ్నీషియం కంటెంట్ కండరాలు, నరాలను సడలించడానికి సహాయపడుతుంది. ఇది నిద్ర నాణ్యతను పెంచుతుంది.

# సినిమా




## కిరాతగా మోహన్ లాల్.. స్పెషల్ గ్లింప్స్ అదిరింది!

మోహన్‌లాల్ పుట్టినరోజు (మే 21) సందర్భంగా 'కన్నప్ప' చిత్ర బృందం ఒక అద్భుతమైన స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌లో మోహన్‌లాల్ కిరాత అనే దైవిక శక్తితో ముడిపడిన పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్‌లో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, నటన అభిమానులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక కన్నప్ప విషయానికొస్తే.. విష్ణు మంచు హీరోగా నటించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతీ ముకుందన్ హీరోయిన్‌గా నటించారు. మోహన్‌బాబు, ఆర్.శరత్‌కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం ఇతర కీలక పాత్రలు పోషించారు.ఆవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మించిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది.

## నుదుట సింధూరం ఎరుపు రంగు చీరలో అదితి..

### కేన్స్‌లో మెరిసిన భారతీయ అందం!



ఫ్రాన్స్ వేదికగా ప్రపంచ ప్రఖ్యాత 77వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో ప్రపంచ నటీనటులు తమ స్టైల్‌తో ఆకట్టుకుంటుండగా, భారతీయ నటీమణులు తమ సంప్రదాయ దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్‌తో పాటు పలువురు నటిమణులు ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలువగా.. తాజాగా బాలీవుడ్ నటి అదితి రావు హైదరి తన ట్రెడిషనల్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. కేన్స్ రెడ్ కార్పెట్‌పై అదితి రావు హైదరి ఎరుపు రంగు డిజైనర్ చీరలో కనిపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈ చీరకు తగ్గట్టుగా ఆమె నుదుట సింధూరం ధరించి, సంప్రదాయ భారతీయ వధువులా మెరిసిపోయారు. గోల్డెన్ బ్లౌజ్, నామమాత్రపు ఆభరణాలతో ఆమె లుక్ మరింత ప్రత్యేకంగా నిలిచింది. అదితి ఎంపిక చేసుకున్న ఈ చీర ఆమెకు చక్కగా సెట్ అయ్యింది. ఇక అదితి లుక్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. ఎరుపు రంగు చీర, నుదుట సింధూరంతో అదితి అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందని ప్రశంసిస్తున్నారు. ఆమె ఈ లుక్‌లో భారతీయ సంస్కృతిని కేన్స్ వేదికపై గొప్పగా చాటి చెప్పారని అభిమానులు కొనియాడుతున్నారు. కేన్స్ రెడ్ కార్పెట్‌పై అదితి ప్రదర్శించిన ఈ సంప్రదాయ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## టాలెంట్ ఉన్న యువతకు దిల్ రాజు బంపర్ ఆఫర్!

తెలుగు సినీ పరిశ్రమలో, యావత్ భారతీయ సినీ రంగంలో దిల్ రాజు పేరుకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన మొదటి సినిమా పేరును ఇంటిపేరుగా మార్చుకున్న ఈ నిర్మాత, టాలెంట్‌ను గుర్తించడంలో దిట్ట. ఎంతోమంది హీరోలు, నటీనటులు, దర్శకులు, టెక్నీషియన్లను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన దిల్ రాజు, ఇప్పుడు మరో ముందడుగు వేశారు. తెలుగు సినీ పరిశ్రమకు మరింత టాలెంట్‌ను అందించే ప్రయత్నంలో భాగంగా, ఆయన కొత్త ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేశారు. కొత్త ప్రతిభను సినీ పరిశ్రమకు పరిచయం చేయాలనే లక్ష్యంతో దిల్ రాజు తాజాగా దిల్ రాజు డ్రీమ్స్ అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. తన కెరీర్ మొదలు నుంచి ఫ్రెష్ కంటెంట్, కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించిన దిల్ రాజు, ఇప్పుడు ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా యువ ప్రతిభావంతులకు అద్భుతమైన అవకాశాలు కల్పించనున్నారు. జూన్ నెల నుంచీ "దిల్ రాజు డ్రీమ్స్" ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం కావాలనుకునేవారు https://dilrajudreams.com/ లింక్‌పై క్లిక్ చేసి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపాడు. వివరాలు నమోదు చేసుకున్న తర్వాత, దిల్ రాజు డ్రీమ్స్ బృందం స్వయంగా వారిని సంప్రదిస్తుంది. జూన్‌లో ఈ పోర్టల్ పూర్తిగా సిద్ధమైన తర్వాత, యువ ప్రతిభావంతులు తమ ఆలోచనలను ఈ బృందానికి నేరుగా తెలియజేయవచ్చు. సరైన ప్లాట్‌ఫామ్ దొరకక, సినీ పరిశ్రమలో పరిచయాలు లేక, ఎవరిని ఎలా సంప్రదించాలో తెలియక ఎంతోమంది టాలెంట్ ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారందరికీ ఇది నిజంగా ఒక గోల్డెన్ ఛాన్స్. టాలెంట్ ఉన్నవారు తమను తాము నిరూపించుకోవడానికి దిల్ రాజు స్థాపించినదే ఈ "దిల్ రాజు డ్రీమ్స్.

## తెలుగు సినిమా కోసం 'కాంప్రమైజ్' అవ్వమని చెప్పారు

ఇటీవల కాలంలో సినిమా పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ అనే అంశం చాలా హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై సినీ తారలు ఇప్పుడిప్పుడే బహిరంగంగా మాట్లాడుతున్నారు. తమకు ఎదురైన ఛేదు అనుభవాలను పంచుకుంటూ.. వాటిని ఎలా అధిగమించాలో కొత్తతరం నటీనటులకు సలహాలు ఇస్తున్నారు. తాజాగా బాలీవుడ్ హీరోయిన్ సయామీ ఖేర్ కూడా క్యాస్టింగ్ కౌచ్‌పై స్పందించారు. తన కెరీర్ ఆరంభంలో ఓ తెలుగు సినిమా అవకాశం కోసం 'సర్దుకుపోవాలని' అడిగారని, దానికి ఆమె నో చెప్పి.. ఆ సినిమాను వదిలేశానని చెప్పారు. తాజాగా సయామీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నాకు ఇప్పటి వరకు వచ్చిన ఆఫర్ల విషయంలో చాలా హ్యాపీగా ఉన్నాను. మంచి సినిమాల్లో నటించే అవకాశం రావడం నా అదృష్టం. అయితే నా కెరీర్ ఆరంభంలో మాత్రం నాకొక ఛేదు అనుభవం ఎదురైంది. నాకు 19-20 ఏళ్ల వయసులో ఓ తెలుగు సినిమా ఆఫర్ వచ్చింది. ఒక లేడీ ఏజెంట్ నన్ను పిలిచి సినిమా చాన్స్‌ల కోసం 'సర్దుకుపోవాలి' అని చెప్పారు. నేను ఆమెను టెస్ట్ చేయడానికి ప్రయత్నించాను. ఆమె మాటలు అర్థం కానట్లుగా నటించాను. కానీ ఆమె పదే పదే అదే విషయం ప్రస్తావించడంతో 'క్షమించండి, నేను అలాంటి పనులకు దూరంగా ఉంటాను. నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని ఎప్పటికీ దాటలేను' అని సున్నితంగా తిరస్కరించాను. అయితే ఆ సమయంలో ఈ విషయాన్ని బయట పెట్టేంత ధైర్యం నాకు లేదు. అందుకే ఆ సినిమాను వదిలేసి నా పని నేను చేసుకుంటూ వెళ్లాను. నా కెరీర్‌లో ఒక్కసారి మాత్రమే 'కమిట్‌మెంట్' లాంటి ఛేదు ఘటన ఎదురైంది' అని సయామీ చెప్పుకొచ్చింది. సయామీ ఖేర్ కెరీర్ విషయానికొస్తే.. 2015లో 'రేయ్' అనే తెలుగు సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయింది. ఆ తర్వాత రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తీసిన 'మిర్జ్యా' చిత్రంతో సయామి బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.'చోక్డ్' 'ఘూమర్' వంటి చిత్రాలతో పాటు 'స్పెషల్ ఆప్స్', 'ఫాదూ' వంటి వెబ్ సిరీస్‌లు ఆమెకు మంచి గుర్తింపుని తెచ్చిపెట్టాయి. 2021లో అక్కినేని నాగార్జునతో కలిసి నటించిన 'వైల్డ్ డాగ్' మూవీలో సయామీ కీలక పాత్ర పోషించారు. ఇటీవల రిలీజైన'జాట్' సినిమాలో ఎస్పై పాత్రలో కనిపించారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో నటిస్తునారు.



## విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్దన్'లో కీర్తి సురేష్?



"మహానటి" చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్, తన పాత్రల ఎంపికలో కొత్త ధోరణిని అనుసరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి, ఇప్పుడు తన "వెర్షన్ 2.0?ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మార్పుకు కారణం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్దన్'. తాజా సమాచారం ప్రకారం, రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతోంది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ, పూర్తిస్థాయి లిప్ లాక్ లేదు. అయితే, 'రౌడీ జనార్దన్'లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. కీర్తి సురేష్ తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడదు. బాలీవుడ్‌లో 'బేబీ జాన్'తో అడుగుపెట్టినప్పటికీ, ఆ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. అయితే, ఆమెకు అక్కడ కూడా అవకాశాలు వస్తూనే ఉన్నాయి. నెట్‌ఫ్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు తెలుస్తుంది. ఇక రౌడీ జనార్దన్ సినిమా విషయానికి వస్తే.. ఇది ఒక మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. విజయ్ దేవరకొండకు 'రౌడీ' ఇమేజ్ ఉండటంతో, ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా సరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమా గోదావరి జిల్లాల నేపథ్యంలో, స్థానిక రాజకీయాల చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం.

# సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నాం

ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేశవరావు సహా 27 మంది నక్సల్స్‌ని భద్రతా బలగాలు హతమార్చాయి. సంఘటనా స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆపరేషన్‌లో చాలా మంది మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారని అంచనా. ఎన్‌కౌంటర్‌లో డీఆర్‌జీ జవాన్ అమరుడయ్యాడు. ఈ ఆపరేషన్‌లో మరికొందరు జవాన్లు గాయపడ్డారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఇక కీలక నేత సహా 27 మావోయిస్టులను మట్టుబెట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా భద్రతా బలగాలను ప్రశంసించారు.

సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నామన్నారు. మావోయిజం ముప్పును తొలగించేందుకు, ప్రజలకు శాంతియుత, ప్రగతిశీల జీవితాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని 'ఎక్స్' వేదికగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. నక్సల్స్



నిర్మూలన ఇదో మైలురాయి విజయమని పేర్కొన్నారు. సీపీఐ మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నేత, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు సైతం ఉన్నారని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నేతను దళాలు మట్టుబెట్టడం ఇదే తొలిసారని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలను అభినందించారు. 2026 మార్చి 31లోగా నక్సలిజాన్ని అంతమొందిస్తామని షా స్పష్టం చేశారు. ఎన్‌కౌంటర్‌పై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ స్పందిస్తూ.. మార్చి 2026 నాటికి దేశంలో, ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజాన్ని అంతం చేయాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పాన్ని బలోపేతం చేస్తూ.. భద్రతా దళాలు నిరంతరం విజయం సాధిస్తున్నాయని.. లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయని అన్నారు. క్లిష్ట భౌగోళిక పరిస్థితులు, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఈ నిర్ణయాత్మకంగా నారాయణపూర్‌లోని ఛత్తీస్‌గఢ్ పోలీసుల డీఆర్‌జీ యూనిట్ పూర్తి నిబద్ధత, దృఢ సంకల్పంతో పూర్తి చేస్తోందన్నారు. సైనికులు సాధించిన ఈ విజయం ప్రశంసనీయమని, వారి ధైర్యసాహసాలకు తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఎన్‌కౌంటర్‌లో అమరుడైన జవాన్‌కు నివాళులర్పించారు. గాయపడ్డ వారంతా వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నీటి వివాదం.. పాక్ హోంమంత్రి ఇంటికి నిప్పు

**ఇస్లామాబాద్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌ను దెబ్బ కొడుతూ భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో సింధూ నదీ జలాలతో ముడిపడిన అంశం ఒకటి. భారత్ తీసుకున్న నిర్ణయంతో పాకిస్తాన్ సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు మిన్నంటాయి. నీళ్లు లేకపోవడంతో పాక్ ప్రజలు ఎదురు తిరిగారు. పాక్ హోంమంత్రి జియా ఉల్ హసన్ ఇంటిని తగలబెట్టారు. ఈ సంఘటన భద్రత, ప్రజల ఆగ్రహాన్ని అదుపు చేయడంలో ప్రభుత్వ సామర్థ్యంపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీటి కటకటతో నిరసనకారులు హోంమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిరంగంగా ఏకే 47 గన్నుతో గాల్లోకి కాల్పులు జరుపుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



### పాకిస్తాన్‌లో నీటి సంక్షోభం

సింధు నది నుండి నీటిని మళ్లించి,పంజాబ్‌కు నీటి సరఫరాను పెంచేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం కాలువను నిర్మించాలని యోచిస్తోంది. కానీ సింధ్‌లోని స్థానికులు ప్రభుత్వ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం వల్ల తమ వ్యవసాయ భూములకు,తాగునీటికి ముప్పు వాటిల్లుతుందని, ఇప్పటికే నీటి కొరతను ఎదుర్కొంటున్నామని ఈ ప్రాజెక్ట్ పరిస్థితిని మరింత దిగజార్చుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లాభం కోసం పాకిస్తాన్ సైన్యం సైతం వ్యవసాయంలో భాగస్వామ్యం కావడం.. వంటి అంశాలపై పాక్ ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. తాజాగా, ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్థానికులు జాతీయ రహదారిని దిగ్బంధించడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంతో అక్కడ నిరసనలు మిన్నంటాయి. పోలీసులు భారీ ఎత్తున మోహరించి ఆందోళనకు దారితీసింది. ఇది ఘర్షణలకు దారితీసింది. ఈ హింసాత్మక ఘటనలో ఇద్దరు పౌరులు మరణించారు.పోలీసు అధికారులతో సహా అనేక మంది గాయపడ్డారు. నిరసనకారులు మోరోలోని హోంమంత్రి ఇంటిపై కూడా దాడి చేసి తగలబెట్టారు. పోలీసు చర్యకు ఆదేశించినందుకు స్థానికులు మంత్రిపై మండిపడుతున్నారు. నీటి కొరత కారణంగా సింధ్ విధ్వంసానికి దారితీసే విధానాలకు ఆయన మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. నిరసనకారులు ఆసుపత్రిలో గాయపడిన పోలీసు అధికారులపై దాడి చేయడంతో మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. నిరసనకారులు యూరియా ఇతర ఎరువులతో వెళ్తున్న ట్రక్కులను దోచుకుని ఆపై వాటిని తగలబెట్టారు.

### స్పందించిన పాక్ ప్రభుత్వం

ఈ ఆందోళనపై పాక్ ప్రభుత్వం స్పందించింది. సింధ్‌లో భద్రతను బలోపేతం చేసే దిశగా పారామిలిటరీ దళాలను మోహరించారు. దాడులలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

### పహల్గాం ఉగ్రదాడితో

పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి అనంతరం సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు తొమ్మిదేళ్లపాటు విస్తతస్థాయి చర్చల తర్వాత 1960 సెప్టెంబర్ 19వ తేదీన నాటి భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు ఈ చరిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్తాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.దీంతో పాక్‌లో నీటి సమస్య ఉత్పన్నమవుతున్నాయి.

# వక్ఫ్ అనేది ప్రాథమిక హక్కు కాదు..

# సుప్రీంకోర్టులో కేంద్రం

**ఢిల్లీ:** వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టులో బుధవారం కూడా విచారణ కొనసాగుతోంది. వక్ఫ్ అనేది ప్రాథమిక హక్కు కాదు.. చారిటీ మాత్రమేని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తమ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో ఇవాళ కూడా సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోని పలు కీలక అంశాలను ప్రస్తావించిన కేంద్రం.. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాలు పరిష్కరించలేని సమస్యలను వక్ఫ్ చట్ట సవరణలతో పరిష్కారం లభించిందంటూ పేర్కొంది. వక్ఫ్ బోర్డును ముస్లిం మతంలో ముడిపెట్టటం సరికాదని తెలిపింది. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై నిన్న(మంగళవారం) కూడా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీ ధర్మాసనం.. వక్ఫ్ (సవరణ) చట్టం%-%2025 అమలుకు సంబంధించి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వు లివ్వాలన్నా అందుకు తగిన ప్రాతిపదిక తప్పనిసరని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటు చేసే చట్టాలు రాజ్యాంగబద్ధమేనన్నది సాధారణ భావన. వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేసేందుకు ప్రభుత్వానికి అధికారం, రాష్ట్ర, కేంద్ర వక్ఫ్ బోర్డుల కూర్పు,



వివాదాస్పద ఆస్తులను కలెక్టర్ విచారణ సమయంలో వక్ఫ్‌గా పరిగణించబోమన్న నిబంధనపై మధ్యంతర ఉపశమనం కావాలంటే ఆ మేరకు గట్టి ప్రాతిపదిక తప్పనిసరని సీజేఐ పేర్కొన్నారు. ఆ మూడు అంశాలపైనే వాదనలు వింటామని గత విచారణ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేయడం తెలిసిందే. దాంతో వాటి అమలు దిశగా ప్రస్తుతానికి ఎలాంటి చర్యలూ తీసుకోబోమని ఆ సందర్భంగా కోర్టుకు కేంద్రం హామీ ఇచ్చింది. చట్టం అమలుకు సంబంధించి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులూ ఇవ్వొద్దని అభ్యర్థించింది. వక్ఫ్ భావనలోనే లౌకికత్వం ఇమిడి ఉందని మంగళవారం సమర్పించిన నోట్‌లో కేంద్రం పేర్కొంది. "వక్ఫ్ చట్టం జాతీయ అవసరం. మత స్వేచ్ఛకు భంగం కలగని రీతిలో వక్ఫ్‌కు సంబంధించిన పలు లౌకికపరమైన అంశాల మెరుగైన నిర్వహణే దాని ఉద్దేశం" అని పేర్కొంది. దానితో పిటిషనర్ల తరఫున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి విభేదించగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. "స్పష్టమైన సందర్భం వెల్లడవనప్పుడు ఉపశమనం ఇవ్వలేం. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదు. మేం ఇంతకన్నా చెప్పాల్సిన అవసరం లేదు" అన్నారు. గతంలో ధర్మాసనం పేర్కొన్న మూడు అంశాలకే విచారణను పరిమితం చేయాలని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. దాన్ని సిబల్, సింఘ్వి తీవ్రంగా వ్యతిరేకించారు. "వివాదాస్పద చట్టంలోని కొన్ని అంశాలకే విచారణను పరిమితం చేయజాలం. ఢిల్లీ జామా మసీదు వంటి రక్షిత కట్టడాలు కూడా ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులుగా ఉన్నాయి. కొత్త చట్టం ప్రకారం వాటి వక్ఫ్ హోదా రద్దవుతుంది. పైగా వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చొప్పించేందుకు వీలు కల్పించారు" అని వాదించారు. వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరుల సంఖ్య రెండుకు పరిమితం కదా అని సీజేఐ ప్రశ్నించగా, అది కూడా ఎక్కువేనని సిబల్ అన్నారు. పార్లమెంటు చట్టాలపై కోర్టులు సాధారణంగా స్టే ఇవ్వరాదన్న కేంద్రం వాదనపై సింఘ్వి అభ్యంతరం వెలిబుచ్చారు. సాగు చట్టాలపై సుప్రీంకోర్టు గతంలో స్టే ఇచ్చిందని గుర్తు చేశారు.

## బలూచ్ బాంబ్ దాడిపై పాక్ ఆరోపణలు..

## తోసిపుచ్చిన భారత్



**న్యూఢిల్లీ:** బలూచిస్థాన్‌లో స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో ప్రమేయం ఉందన్న పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. పాక్ సైన్యం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నదని విమర్శించింది. ఉగ్రవాదానికి కేంద్రంగా పేరుగాంచిన పొరుగు దేశం అలాంటి వాదనలు చేయడం సాధారణమని పేర్కొంది. బలూచిస్థాన్‌లోని స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో నలుగురు విద్యార్థులు సహా ఆరుగురు మరణించారని, 12 మందికి పైగా గాయపడ్డారని బలూచిస్థాన్ సీఎం సర్ఫరాజ్ బుగ్టి మీడియాకు తెలిపారు. కాగా, ఈ దాడిలో భారత్ ప్రమేయం ఉందని పాకిస్థాన్ మిలిటరీ మీడియా విభాగం ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ఆరోపించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ దీనిని తీవ్రంగా ఖండించారు. నిరాధారమైన ఆరోపణలని అన్నారు. 'ఉగ్రవాదానికి ప్రపంచ కేంద్రంగా ఉన్న దాని ఖ్యాతి నుంచి దృష్టిని మళ్లించడానికి, సొంత ఘోర వైఫల్యాలను దాచడానికి, పాకిస్థాన్ తన అంతర్గత సమస్యలన్నింటికీ భారత్‌ను నిందించడం ఆ దేశ స్వభావంగా మారింది' అని విమర్శించారు.

## ఆపరేషన్ కగార్..

## భద్రత బలగాల నెక్స్ట్ టార్గెట్ అతడేనా?



**ఛత్తీస్‌గఢ్:** భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు మృతి చెందడంతో భద్రత బలగాలు మరింత దూకుడు పెంచాయి. పార్టీలో కీలక నేతగా ఉన్న మడావి హిడ్మా టార్గెట్‌గా కేంద్ర హోంశాఖ ఆపరేషన్ మొదలుపెట్టింది. అంబుజ్‌మడ్ దండకారణ్యంలో హిడ్మా కోసం రెండు వేల మంది భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఎన్ఐఏ హిట్ లిస్టులో హిడ్మా ఉండగా, మావోయిస్టు పార్టీలో 18 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు కేంద్ర హోంశాఖ గుర్తించినట్లు సమాచారం. రాబోయే 10 నెలలు కీలక నేతలు టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు ఎక్కడెక్కడ షెల్టర్ జోన్ తీసుకున్నారన్నదానిపై పూర్తి వివరాలను కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది. మరో వైపు నంబాల కేశవరావు మృతిపై మావోయిస్ట్ పార్టీ ఎటువంటి ప్రకటన చేయలేదు. కేశవరావు మృతిని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా ప్రకటించారు. తాజా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అత్యవసర సమావేశమైంది.

## యూపీఐ లావాదేవీలు

## ఇక మరింత సురక్షితం




దేశంలో మొబైల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టెలికాం శాఖ (డాట్) బుధవారం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) అనే నూతన వ్యవస్థను భాగస్వామ్య పక్షాలతో పంచుకోనున్నట్లు ప్రకటించింది. ఈ విశ్లేషణాత్మక సాధనం, సైబర్ మోసాల నివారణలో ఆర్థిక సంస్థలకు ముందుగానే కీలక సమాచారాన్ని అందించి అప్రమత్తం చేస్తుంది. డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ లో భాగంగా అభివృద్ధి చేసిన ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ, ఏదైనా మొబైల్ నంబర్‌కు డిజిటల్ పద్ధతిలో డబ్బు పంపేటప్పుడు ఆ నంబర్‌తో ముడిపడి ఉన్న ఆర్థిక మోసాల ప్రమాదాన్ని తెలియజేస్తుంది. దీనివల్ల సైబర్ రక్షణ మరింత పటిష్టమవడంతో పాటు, ధృవీకరణ ప్రక్రియలు మెరుగుపడతాయని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక మొబైల్ నంబర్ ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఎంత ఉందనేదాని ఆధారంగా దానికి 'మధ్యస్థం', 'అధికం' లేదా 'అత్యంత అధికం' అనే రిస్క్ కేటగిరీలను ఈ ఎఫ్ఆర్ఐ నిర్ధారిస్తుంది. దేశవ్యాప్తంగా 90 శాతానికి పైగా యూపీఐ లావాదేవీలు నిర్వహిస్తున్న ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి ప్రముఖ యూపీఐ వేదికలు ఇప్పటికే ఈ డీఐపీ హెచ్చరికలను తమ వ్యవస్థలలో అనుసంధానించుకునే ప్రక్రియను ప్రారంభించాయి. ఒక ప్రముఖ యూపీఐ సంస్థ, అనుమానిత లావాదేవీల విషయంలో కొంత జాప్యం చేస్తూ, వినియోగదారులకు హెచ్చరికలు పంపి, వారి అనుమతి తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇతర బ్యాంకులు కూడా ఈ సమాచారాన్ని సైబర్ మోసాల నివారణకు చురుగ్గా వినియోగిస్తున్నాయని పేర్కొంది. దేశంలో యూపీఐ చెల్లింపులు అత్యంత ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో, ఈ కొత్త వ్యవస్థ లక్షలాది మంది పౌరులను సైబర్ మోసాల బారిన పడకుండా కాపాడగలదని భావిస్తున్నారు. అనుమానిత మోసాలపై టెలికాం, ఆర్థిక రంగాల్లో త్వరితగతిన, సమష్టిగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఆర్ఐ వీలు కల్పిస్తుంది. సైబర్ నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలిన, పునఃపరిశీలనలో విఫలమైన, నిర్దేశిత పరిమితులను మించిన మొబైల్ నంబర్ల జాబితాను టెలికాం శాఖకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రమం తప్పకుండా సంబంధిత సంస్థలతో పంచుకుంటుంది. ఈ నంబర్లను కూడా సాధారణంగా ఆర్థిక మోసాలకు ఉపయోగిస్తుంటారు. ఏదైనా అనుమానిత మొబైల్ నంబర్‌ను గుర్తించిన వెంటనే, దానిపై విశ్లేషణ జరిపి, ఆర్థిక రిస్క్ స్థాయిని నిర్ధారించి, ఆ సమాచారాన్ని డీఐపీ ద్వారా అన్ని భాగస్వామ్య పక్షాలకు ఎఫ్ఆర్ఐ తక్షణమే తెలియజేస్తుంది. టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి, జాతీయ స్థాయిలో సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అమలు చేయడానికి, భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయడానికి టెలికాం శాఖ కట్టుబడి ఉందని, తద్వారా పౌరులందరికీ సురక్షితమైన టెలికాం వాతావరణాన్ని కల్పిస్తామని డాట్ స్పష్టం చేసింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.